ప్రజాశక్తి
కర్నూలు

శుక్రవారం
జనవరి
05 - 2018
12 పేజీలు



ఓర్వకల్లు మండలం శకునాలలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం, గ్రామస్తులకు పునరావాసం కల్పించాలని నాయకులు అధికారులను నిలదీశారు. జూపాడుబంగ్లా మండలం తర్తూరు గ్రామంలో ప్రజలు సమస్యలపై అధికారులను నిలదీశారు. ఎస్సీ కాలనీలో గుంతల్లో మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు వద్ధి చెంది రోగాల బారిన పడుతున్నామని స్థానిక మహిళలు వాపోయారు. లోపలి పేజీల్లో...

వ్యక్తిగత శుభ్రత అవసరం



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

- నగరంలో జన్మభూమి ర్యాలీ
- కలెక్టర్ సత్యనారాయణ, ఎమ్మెలే ఎస్వీ హాజరు

ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని కలెక్టర్ సత్యనారాయణ, ఎమ్మెల్యే ఎస్వీ.మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం నగరంలోని 7, 8, 9వ వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం సాగింది. కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతపై పెద్దమార్కెట్ నుంచి చిన్నమార్కెట్ వరకూ కెవిఆర్ కళాశాల విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. వార్త 4వ పేజీలో



అండగా ఉంటాం : 'మీరు ఎవరికీ భయపడాల్సిన పనిలేదు. మీకండగా మేమున్నాం. మీకు ఏ ఇబ్బంది వచ్చినా మాకు సమాచారం ఇవ్వండి' అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామంలోని బాధిత కుటుంబాలను పరామర్శించారు. 4లో



ఆస్పరి వద్ద మినీ లారీ బోల్తా పడి మృతి చెందిన కొత్తపేట గ్రామంలో కుటుంబ సభ్యులను సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.రామాంజనేయులు, పిఎస్.రాధాకృష్ణ పరామర్శించారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు, వ్యవసాయ కూలీలు పొట్టచేత పట్టుకుని వలస వెళ్తున్నారని తెలిపారు. 4లో



వైభవంగా నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం

పట్టణంలో శ్రీనీలకంఠేశ్వరస్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం రథోత్సవం వేలాది జనసందోహం మధ్య ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలకు ఆలయ ప్రముఖులు మాచాని నీలకంఠ నాగరాజు, కుటుంబ సభ్యులు మాచాని శివన్న, మాచాని సోమప్ప కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు, హోమాలు వేదమంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు. ఈ రథోత్సవానికి ఉప ముఖ్యమంత్రి కెఇ.కృష్ణమూర్తి, కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపి బుట్టారేణుకా, ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి హాజరయ్యారు.

వార్త 12వ పేజీలో

దారిద్ర్యం

- పారుమంచాలలో అధ్వానంగా అంతర్గత రహదారులు
- ప్రమాదకరంగా జడ్‌పి హైస్కూలు, ఆస్పత్రికి వెళ్లే రోడ్డు
- పట్టించుకోని అధికారులు

గ్రామాలాభివద్ధికి ప్రభుత్వాలు నిధులు ఖర్చు చేస్తున్నా చాలా గ్రామాల్లో అభివద్ధి కనిపించడం లేదు. ముఖ్యంగా సిసి రోడ్లు, మురుగు కాల్వలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. పంచాయతీలకు ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు సిసి రోడ్ల నిర్మాణానికి చాలకపోవడంతో గ్రామాల్లో అంతర్గత రహదారులు దారుణంగా మారాయి. వార్త 4లో



పారుమంచాల గ్రామంలో సర్కిల్



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఐద్వా నాయకులు

స్త్రీల హక్కులపై దాడిని ప్రతిఘటిద్దాం

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

స్త్రీల హక్కులపై దాడిని ప్రతిఘటిద్దామని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.నిర్మల పిలుపునిచ్చారు. గురువారం స్థానిక విశ్వవాణి డిఎస్సీ కోచింగ్ సెంటర్‌లో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల మహిళలు బయటకువచ్చి చదువుకుంటున్నారని, కానీ వారికి రక్షణ కరువైందన్నారు. సావిత్రిబాయిపూలేను స్ఫూర్తిగా తీసుకొని ఆమె ఆశయసాధనకు కష్టపడి అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు, జిల్లా నాయకులు పిఎస్ పద్మ, కెఎస్ పద్మ, కోచింగ్ సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోండి

వెల్దుర్తి రూరల్ : మరుగుదొడ్లను వాడుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఏపిఎం కాశీశ్వరుడు అన్నారు. గురువారం మండలంలోని కలుగొట్ల గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలుగొట్ల సర్పంచు వెంకట్రాముడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నూలు కార్పొరేషన్ : కెవిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు స్వచ్ఛంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ లాలెప్ప ఆధ్వర్యంలో పెద్దమార్కెట్ నుండి చిన్న మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు.

సిపిఎస్ వ్యవస్థను రద్దు చేయాలని కోరుతూ

9న జన్మభూమిని బహిష్కరించాలి

ఉద్యోగ, ఉపాధ్యాయ జెఎసి పెన్షన్ సాధన జిల్లా కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి - కర్నూలుకలెక్టరేట్

సిపిఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 9న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ఉద్యోగులు బహిష్కరించి అన్ని తాలుకా, మండల కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టనున్నట్లు ఉద్యోగ, ఉపాధ్యాయ జెఎసి చైర్మన్ సిహెచ్ వెంగల్‌రెడ్డి ప్రకటించారు. ఈ ఆందోళనలో ప్రతి ఒక్క ఉద్యోగి భాగస్వామ్యం కావాలని కోరారు. గురువారం కలెక్టరేట్‌లోని పశుసంవర్ధకశాఖ సమావేశపు భవనంలో ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల అత్యవసర సమావేశాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలన్నీ కలిసి పెన్షన్ సాధన సమితి జిల్లా కమిటీని ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా



మాట్లాడుతున్న సిహెచ్ వెంగల్ రెడ్డి

జెఎసి చైర్మన్ సిహెచ్ వెంగల్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో పెన్షన్ సాధన సమితిని రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందుకే జిల్లాలో అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ఏర్పాటు చేశామన్నారు. సిపిఎస్ విధానం వల్ల ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. ఈ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్నే అమలు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. ఇక నుంచి సిపిఎస్ రద్దు కోసం రాబోయే రోజుల్లో మరిన్ని పోరాటాలను నిర్వహిస్తామన్నారు. ప్రతి పోరాటంలో ఉద్యోగులందరు భాగస్వామ్యమై జయప్రదం చేయాలని ఆయన కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేశ్‌కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసేంత వరకు పోరాటం ఆగదని పేర్కొన్నారు. ఈ నెల 9న జరిగే ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేసి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పెన్షన్ సాధన కమిటీ ఏర్పాటును అన్ని సంఘాల నాయకులు ఆమోదించారు. జెఎసి జనరల్ సెక్రటరీ జవహర్‌లాల్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సుధాకర్, పలు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విష్ణు, ప్రకాష్ రెడ్డి ఒకే వేదికపై దర్శనమిస్తారా..?

నేడు పోలకల్లులో జన్మభూమి

సి.బెళగల్ : మండలంలోని పోలకల్లు గ్రామంలో నేడు జన్మభూమి కార్యక్రమానికి విష్ణువర్ధన్ రెడ్డి, కొత్తకోట ప్రకాష్ రెడ్డి ఒకే వేదికపై దర్శనమివ్వనున్నారా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. టిడిపి కోడుమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఇటీవల టిడిపిలో చేరిన కొత్తకోట ప్రకాష్‌రెడ్డిల రాజకీయ రంగ ప్రవేశం నుండి ఇద్దరు బద్ధశత్రువులుగా మారి ఊరూరా వర్గాలను ఏర్పాటు చేసుకున్నారు. వీరిద్దరు ఇదివరకు ఒకే పార్టీలో ఉన్నట్లు లేదు. అయితే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి వైసిపి నుండి ఇటీవల టిడిపిలో చేరారు. ఆయనకంటే ముందుగా విష్ణువర్ధన్‌రెడ్డి కూడా వలస నాయకుడే. కానీ ఒక ఒరలో రెండు కత్తులు ఇమడవన్నట్లుగా శుక్రవారం ఒకే వేదికపై దర్శనమిస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న కార్యకర్తలకు మింగుడు పడడంలేదు. పుకార్లు షికార్లు చేస్తుండడంతో మండలంలో చర్చ తారాస్థాయికి చేరింది.

కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

ప్రజాశక్తి - కర్నూలు సిటీ

ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణమాదిగ అక్రమ అరెస్టును నిరసిస్తూ గురువారం రాజ్‌విహార్ సెంటర్‌లో ఆ పార్టీ కార్యకర్తలు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను శవయాత్ర చేపట్టి దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు సూరపోగు శ్యాం మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మందకృష్ణను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి : విసి

కర్నూలు కలెక్టరేట్ : జిల్లాలోని అన్ని గ్రామాలన్నింటినీ స్వచ్ఛగ్రామాలుగా తీర్చిదిద్దాలని రాయలసీమ విశ్వవిద్యాలయం ఉపకులపతి వై.నర్సింహులు పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లోని ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. గురువారం జొహరాపురంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మించుకోవాలని కోరుతూ కర్నూలు ప్రభుత్వ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు స్వచ్ఛాంధ్రపై ర్యాలీ నిర్వహించారు. విసి నర్సింహులు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో తప్పనిసరిగా వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ కె.గాంధీ, లెక్చరర్స్ సురేశ్‌చంద్ర, బివి మాధవరావు, బి.వరలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విజయశేఖర్ పాల్గొన్నారు.

మోడల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

సి.బెళగల్ : సి.బెళగల్‌లోని మోడల్ పాఠశాలలో 2018-19 విద్యా సంవత్సరం 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ కౌసర్ జహాన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలో 80 సీట్ల వరకు అవకాశం ఉందని తెలిపారు. నేటి నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, అక్కడి దరఖాస్తు పత్రాన్ని ఇక్కడ సమర్పించాలని పేర్కొన్నారు. ఫిబ్రవరి 15 వరకు గడువు ఉందని, మార్చిలో పరీక్ష విధానంతో సీట్లకు ఎంపిక చేస్తామని తెలిపారు.

అభివృద్ధి పథంలో ఏపి : ఎమ్మెల్సీ కెఇ



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఇ.ప్రభాకర్

ప్రజాశక్తి - ఓర్వకల్

రాష్ట్ర విభజన తరువాత లోటు బడ్జెట్ ఉన్నా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎమ్మెల్సీ కెఇ.ప్రభాకర్ పేర్కొన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లె, శకునాల గ్రామాల్లో గురువారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు సమస్యలపై అధికసంఖ్యలో అర్జీలు అందజేశారు. తహశీల్దార్ రజనీకుమారి, ఎంపిడిఒ మాధవీలత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కెఇ.ప్రభాకర్, కెడిసిసి బి చైర్మన్ మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర డ్రిప్ ఇరిగేషన్ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.సూర్యప్రకాశ్, డిఇఒ తాహెరాసుల్తానాలు హాజరయ్యారు. గ్రామంలో తాగునీరు, సిసి రోడ్లు, మురుగుకాల్వలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, అర్హులకు గృహ నిర్మాణాలు, పింఛన్లు మంజూరు కావడంలేదని ప్రజలు కెఇ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. జెడ్పి పాఠశాల విద్యార్థులతో పారిశుద్ధ్యం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కెఇ ప్రభాకర్ మాట్లాడుతూ ఓర్వకల్లు మండలాన్ని పరిశ్రమల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఇఒఆర్‌డి తిమ్మక్క, ఎఇలు శ్రావణ్‌కుమార్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి బేబీ, సర్పంచి శివమ్మ, నాయకులు మౌలీశ్వరరెడ్డి పాల్గొన్నారు.

సి.బెళగల్ : మండలంలోని పలుకుదొడ్డి, సంగాల గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. నోడల్ అధికారి ప్రసాదరావు హాజరై మాట్లాడారు. శిశు సంక్షేమ శాఖ నుండి బెళగల్ మండల సెక్టార్-2 సూపర్‌వైజర్ జరీనా ప్రసంగం ఐదు నిమిషాల్లో ముగించడం పట్ల ఆ శాఖ అభివృద్ధిపై విమర్శలు వెల్లువెత్తాయి. మండలంలోని పలుకుదొడ్డి, సంగాల గ్రామాల్లో శ్మశాన సమస్యను పరిష్కరించాలని అధికారులను నిలదీశారు. తక్షణమే నివేదికలు తయారు చేయాలని గ్రామస్థాయి అధికారులకు ప్రత్యేక అధికారి ప్రసాదరావు, ఎంపిడిఒ సిద్దలింగమూర్తి, తహశీల్దార్ అన్వర్‌హుస్సేన్‌లు ఆదేశించారు.

గూడూరు రూరల్ : టిడిపితోనే పేదల అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే మణిగాంధీ పేర్కొన్నారు. మండలంలోని పెంచికలపాడు గ్రామంలో మండల ప్రత్యేక అధికారి కళ్యాణం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మణిగాంధీ, ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, కోడుమూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి మల్లికార్జున, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, ఆయాశాఖల అధికారులు, టిడిపి మండల కన్వీనర్ సుందరరాజు, మాజీ ఎంపిటిసి కృష్ణ పాల్గొన్నారు.

క్రిష్ణగిరి : క్రిష్ణగిరి మండలంలోని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామస్తుల కృషి ఎంతో అవసరమని నోడల్ అధికారి రఘునాథ్‌రెడ్డి, జడ్పిటిసి మాజీ అధ్యక్షులు జయన్న పేర్కొన్నారు. మండలంలోని చుంచుఎర్రగుడ గ్రామంలో సర్పంచు రామాంజనేయులు అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. గ్రామస్తులు గత జన్మభూమిలో ఇచ్చిన వినతులనే పరిష్కరించలేదని అధికారులను నిలదీశారు. అనంతరం వివిధ సమస్యలపై అర్జీలను అందజేశారు. ఎంపిడిఒ మురళీమోహన్ మూర్తి, తహశీల్దార్ రామసుబ్బయ్య, జన్మభూమి కమిటీ సభ్యులు నబిసాహెబ్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనం లేక జన్మభూమి వెలవెల

కోడుమూరు : జన్మభూమి సభలకు జనాలు హాజరుకాకపోవడంతో సభలు వెలవెలబోతున్నాయి. గురువారం మండలంలోని లద్దగిరి గ్రామంలో జన్మభూమి కార్యక్రమానికి ప్రజల కంటే అధికారులు ఎక్కువ సంఖ్యలో కనబడ్డారు. ఈ కార్యక్రమానికి కోడుమూరు మండలాధ్యక్షులు నాగిరెడ్డి హాజరై మాట్లాడారు. ప్రజలు స్వచ్ఛభారత్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్, ఎంపిడిఒ ఆదెయ్య, తహశీల్దార్ రామకృష్ణ, గంగాధర్‌రెడ్డి, అక్బర్ బాష, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమి కార్యక్రమానికి స్పందన కరువు


తుగ్గలి : మండలంలోని నుంచర్ల, రాంకొండ గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి స్పందన కరువైంది. నుంచర్లలో జరిగిన కార్యక్రమానికి తహశీల్దార్ గైర్హాజరయ్యారు. దీంతో రైతులు తమ సమస్యలను ఎవ్వరితో చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. రాంకొండలో ఎంపిడిఒ అమృతరాజు, ఎపిఎం క్రిష్ణమూర్తి, ఎపిఒ మాధవశంకర్, జడ్పిటిసి వరలక్ష్మి, మండలాధికారులు పాల్గొన్నారు.

పెద్దపాడు గ్రామంలో ఇళ్ల స్థలాలు చూపించాలి : సిపిఎం

కర్నూలు కార్పొరేషన్ : పెద్దపాడు గ్రామంలో ఇళ్ల స్థలాలు చూపించాలని సిపిఎం నాయకులను అధికారులను నిలదీశారు. సిపిఎం మండల కార్యదర్శి వెంకటరాముడు, కృష్ణ మాట్లాడుతూ దళితులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, పక్కాగృహాలు నిర్మించి ఇస్తామని హామీనిచ్చారే తప్ప ఆచరణలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు. ఉపాధి పెండింగ్ బిల్లులు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. తహశీల్దార్ స్పందిస్తూ మూడు నెలలోపు సమస్యలు పరిష్కరిస్తామని, 180 మంది అర్హుల జాబితా తన దగ్గర ఉందన్నారు. చిలకమ్మ, రవి, మునిస్వామి, ప్రసాద్, నారాయణ, సునీత, జయమ్మ లు పాల్గొన్నారు.

పందిపాడు సమస్యలను పరిష్కరించాలి : పందిపాడు గృహ సముదాయంలో మౌళిక వసతులు కల్పించాలని సిపిఎం వార్డు కార్యదర్శి యేసు 28వ వార్డు ఉద్యోగ నగర్‌లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఉద్యోగనగర్, రుక్మిణీ నగర్, రామకృష్ణనగర్‌లో సిసిరోడ్లు, పందిపాడు గృహసముదాయంలో మౌళిక వసతులు కల్పించాలని కాలనీ వాసులు అధికారులను నిలదీశారు. టిడిపి ఇంచార్జీ ఏరాసు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ జిప్లస్ 3లో మాత్రమే ఇళ్లు కట్టించి ఇస్తామని, వ్యక్తిగత గృహాలు కట్టించేది లేదని చెప్పారు. దీంతో సిపిఎం నాయకులు, ప్రజలు అధికారులతో వాగ్వివాదానికి దిగారు.

వెల్దుర్తి రూరల్ : రాజకీయాలకు అతీతంగా టిడిపి ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఎంపిపి శైలజాసుబ్బారాయుడు అన్నారు. మండలంలోని బోయనపల్లె, నర్సాపురం, సర్పరాజపురం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పత్తికొండ నియోజవర్గం అధికారిని యశోదబాయి, నోడల్ అధికారిని జుబేదాబేగం పాల్గొన్నారు. సర్పంచులు నాగరత్నమ్మ, రమణమ్మ, రాముడు, శివమ్మ, తహశీల్దార్ రామాంజులునాయక్, ఎంపిడిఒ అబ్దుల్‌వహీద్, ఎఒ రవిప్రకాష్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారిని ప్రవీష్య, ఏపిఎం కాశీశ్వరుడు, ఐసిడిఎస్ అధికారిని సర్వస్వతి, విఆర్‌ఒ మౌలాలి, కార్యదర్శి రాధిక పాల్గొన్నారు.



లద్దగిరి గ్రామంలో తక్కువగా హాజరైన ప్రజలు

ఎన్‌టిఆర్ గృహాల పరిశీలన

తుగ్గలి : మండలంలోని రాంకొండ, నుంచర్లా, నల్లగుండ్ల గ్రామాల్లో ఎన్టీఆర్ గృహాల కింద మంజూరైన ఇళ్లను వర్క ఇన్‌స్పెక్టర్లు సురేంద్ర, పుల్లయ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లు నిర్మించుకున్న వారందరికి బిల్లులు మంజూరు చేస్తామని తెలిపారు. ఎన్టీఆర్ గృహాలు కావాల్సిన వారు తమను సంప్రదించాలని కోరారు. గృహాలకు సంబంధించిన బిల్లులో ఏ ఒక్కరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.

నేడు సూర్యనారాయణ వర్థంతి సభ

కర్నూలు కార్పొరేషన్ : కల్లూరులోని సూర్యనారాయణ భవన్‌లో సూర్యనారాయణ 30వ వర్ధంతి సభ నేడు నిర్వహిస్తున్నట్లు కల్లూరు న్యూ సిటీ కార్యదర్శులు టి.రాముడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, సిపిఎం సభ్యులు, సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

గడివేముల : మండలంలోని యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు మండల విద్యాశాఖాధికారి బ్రహ్మంచే యుటిఎఫ్ క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అధ్యాయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే నినాదంతో ముందుకు వెళుతున్న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిత్యం విద్యారంగ సమస్యలపై, ఉపాధ్యాయ సమస్యలపై ముందుండి ఉద్యమాలు చేస్తుందన్నారు. మండలంలోని ఉపాధ్యాయులందరూ అంకిత భావంతో పని చేసి, మండల విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి జాకీర్ హుసేన్, జిల్లా నాయకులు రాజశేఖర్, మండలాధ్యక్షుడు సుబ్బారాయుడు, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రవూఫ్, ఆర్థిక కార్యదర్శి ఉమా మహేశ్వరరెడ్డి, జిల్లా కౌన్సిలర్లు రామకృష్ణ, చంద్రశేఖర ఆచారి, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

బ్రెయిలీ అంధులకు స్ఫూర్తి

కర్నూలు కార్పొరేషన్ : అంధుల జీవితాల్లో వెలుగునింపిన మహనీయుడు లూయా బ్రెయిలీ అని లయన్స క్లబ్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్ అన్నారు. లూయా బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక నైన్ కంప్యూటర్ కార్యాలయంలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్‌జోన్స్ లయన్స్‌క్లబ్ నైస్ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాయపాటి శ్రీనివాస్ మాట్లాడారు.

వ్యభిచార నిర్వాహకులకు వణుకు పుట్టిస్తున్న షీటీమ్స్

కర్నూలు క్రైం : కర్నూలును వ్యభిచారకూపం నుండి రక్షించాలని, ఈవ్ టీజింగ్ నుండి అమ్మాయిలకు ఊరట నివ్వాలని జిల్లా ఎస్పీ గోపినాథ్‌జట్టి ఆశయం మేరకు ఏర్పాటైన షీ-టీమ్స్ ఆకతాయిల ఆట కట్టించడమే కాకుండా వ్యభిచార నిర్వాహకుల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. గురువారం నగరంలో ఏక కాలంలో మూడు చోట్ల దాడులు నిర్వహించి ఆర్గనైజర్‌లను, లాడ్జి నిర్వాహకులను, ఏజెంట్లను అరెస్టు చేశారు. గురువారం స్థానిక నాల్గో పట్టణ పోలీసు స్టేషన్‌లో షీ-టీమ్స్ ఇంచార్జి ఎస్ఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ ఎం వెంకటాద్రి నిందితులను ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు. ఉదయం ఆర్‌టిసి బస్టాండు సమీపంలోని మారుతి లాడ్జిలో జరిపిన దాడుల్లో జగదీష్‌గౌడు అనే విటున్ని, లాడ్జి నిర్వాహకులు అక్బర్‌బాష, రమేష్‌లతో పాటు ఒంగోలుకు చెందిన ఏజెంటు ఆశ అనే మహిళను అదుపులోకి తీసుకున్నాము. వెంకన్నబావి సమీపంలోని బాలాజి విల్లాస్‌లోని ఫ్లాట్‌నెంబర్ 117లో దాడులు చేసి, ఆర్గనైజర్‌లు మీనుగ మహేశ్వరరెడ్డి, లింగాల రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మిలను అదుపులోకి తీసుకున్నాము. ఈ దాడుల్లో పట్టుబడిన బాధితులు ముగ్గురిలో ఒక మైనర్ బాలిక ఉంది. విజయవాడ నుండి అమ్మాయిలను పంపించే మధు అనే మహిళతో సంబంధం ఉన్న స్వాతి అనే ఆర్గనైజర్ పరారయ్యింది. అనంతరం క్రిష్ణానగర్ ఐటిసి సర్కిల్ సమీపంలోని రాఘవేంద్రనగర్‌లోని ఓ ఇంట్లో సమాచారం మేరకు దాడి చేయగా శారద, సికిందర్, సుజాత అనే ముగ్గురు ఆర్గనైజర్‌లను, హర్షవర్ధన్‌రెడ్డి, రాఘవేంద్రకుమార్ అనే ఇద్దరు విటులను అదుపులోకి తీసుకున్నాము. ఈ దాడుల్లో బాధితులు ముగ్గురిలో ఒకరు అనంతపురంకి చెందినవారు, ఇంకొకరు పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వారు కాగా మరొకరు కర్నూలుకు చెందినవారు. వీరినంతా అదుపులోకి తీసుకుని విచారించగా స్వాతి అనే మహిళకు విజయవాడలో మధు అనే మహిళతో కాంటాక్టు ఉంది. వాట్సాప్ ద్వారా అమ్మాయిల ఫోటోలు స్వాతికి పంపిస్తే నచ్చిన వారిని ఎంచుకుని రేటు మాట్లాడుకుంటారు. బేరం కుదిరితే మధు అనే మహిళ అమ్మాయిలను విజయవాడ నుంచి హైదరాబాదు, అటు నుంచి కర్నూలుకు పంపిస్తుంది. విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు చేసి పట్టుకోవడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. అనంతరం షీ-టీమ్స్ ఇంచార్జి ఎస్ఐ విజయలక్ష్మి, షీటీమ్స్ బృందాన్ని ఈ సందర్భంగా డీఎస్పీ అభినందించారు. మహిళా పోలీసు స్టేషన్ ఎస్ఐ పీరయ్య యాదవ్, వన్‌స్టాప్ క్రైసిస్ సెంటర్ నిర్వాహకులు హెచ్. భారతి, పి చిట్టెమ్మ, షీ-టీమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

కత్తిపోట్లకు గురైన యువకుడు మృతి

కర్నూలు క్రైం : గతేడాది డిసెంబర్ 31 రాత్రి వేడుకల సందర్భంగా గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో కత్తిపోట్లకు గురైన యువకుడు కిషోర్‌కుమార్(22) గురువారం ఉదయం మృతి చెందాడు. నాల్గో పట్టణ పోలీసు స్టేషన్ సిఐ నాగరాజారావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శరీన్‌నగర్‌కి చెందిన చిట్టిబాబు లలితమ్మ దంపతుల కుమారుడు కిషోర్‌కుమార్ తన స్నేహితుడైన చౌరస్తాకు చెందిన షేక్షావలితో కలిసి డిసెంబర్ 31 రాత్రి స్థానిక టివిఎస్ షోరూమ్ వెనుక, రైస్‌మిల్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో కత్తిపోట్లకు గురయ్యాడు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

3 వాహనాలు సీజ్

కొలిమిగుండ్ల : మండలంలో 3 వాహనాలను సీజ్ చేసిన్నట్లు నంద్యాల మోటార్ సైకిల్ ఇన్‌స్పెక్టర్ రమణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలో వెళ్లుతున్న ఇసుక లారీ, ఇసుక ట్రాక్టర్, నాపరాయి ట్రాక్టర్‌లను సీజ్ చేసిన్నట్లు చెప్పారు. సీజ్ చేసిన వాహనాలను స్థానిక పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు.

9 ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ఉయ్యాలవాడ : మండలంలోని మాయలూరు నుంచి కోవెలకుంట్లకు ఓవర్ లోడ్‌తో వెళుతున్న 9 ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ సరైన పత్రాలు లేకుండా తిరుగుతున్న ఇసుక ట్రాక్టర్లకు రూ.25,280 జరిమానా విధించినట్లు తెలిపారు.

గాజులపల్లె హత్యకేసు కొట్టివేత

ప్రజాశక్తి - నంద్యాల లీగల్

నంద్యాల కోర్టు పరిధిలోని మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో 2015 నవంబర్ నెలలో జరిగిన హత్య కేసులో సాక్ష్యాలు రుజువు కానందున కేసు కొట్టివేస్తున్నట్లు నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి ఇంతియాజ్ అహమ్మద్ గురువారం తెలిపారు. డబ్బులు బాకీ ఉన్నాడనే కక్ష్యతో గడ్డం నాగేశ్వరరావును హత్య చేశాడని మహానంది పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రాసిక్యూషన్ వారు సాక్ష్యాలు నిరూపించకపోవడంతో కేసు కొట్టి వేసినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి. నిందితుల తరుపున ఎంవి రమణ, ప్రతాప్‌రెడ్డి వాదించారు. పోలీసుల తరుపున ఎపిపి వాదించారు.

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ

ప్రజాశక్తి - గడివేముల

మండలంలోని బుజునూరు గ్రామంలో గతేడాది అక్టోబర్ 3న అదే గ్రామానికి చెందిన మేకల ఓబులేసు అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబానికి చంద్రన్న బీమా కింద రూ.2 లక్షలు జన్మభూమి కమిటీ సభ్యుడు పంట రామచంద్రారెడ్డి గురువారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ సిఎం ఎంతో అంకిత భావంతో పని చేస్తున్నారని కొనియాడారు. టిడిపి ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్న మునిషేరెడ్డి, పెద్ద మునిషేరెడ్డి, బుజునూరు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



నగదును అందజేస్తున్న రామచంద్రారెడ్డి

దళితులపై రోజుకో దాడి

కర్నూలు అర్బన్ : చంద్రబాబు హయంలో దళితులపై నిత్యం దాడులు జరుగుతున్నాయని ఎపి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు రమేష్ ఆరోపించారు. గురువారం రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామాన్ని సందర్శించి దళితులను పరామర్శించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాలలపై చిన్నచూపు చూస్తుందన్నారు. గరప్ర, దేవరపల్లి, గుట్టిము క్కల, నక్కలదిన్నె గ్రామాల్లో ఈ సంఘటనలు నిరూపితమయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. దళితులకు ప్రభుత్వం నక్కలదిన్నె గ్రామంలో ప్రతి కుటుంబానికి 2 ఎకరాల భూమిని పంచివ్వాలన్నారు. రుణ సౌకర్యం కల్పించి ప్రత్యేక పాఠశాలలు, వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయాలన్నారు.

సైన్సు ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

కర్నూలు కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వ నిధులతో హెచ్‌బిసి ఎస్ఇ(హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎడ్యూకేషన్) ముంబై, ఐఎపిటి (ఇండియన్ అసోసియేషన్ ఫిజిక్స్ టీచర్స్) వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఐఎపిఇ- ఎన్ఎస్ఇజెఎస్ ఒలింపియాడ్‌లో కర్నూలు జోన్ నుంచి శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. స్థానిక సంకల్‌బాగ్‌లోని చైతన్య పాఠశాల క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎజిఎం సురేష్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఇదే రీతిలో ప్రతిభ కనబరచాలని కోరారు. ఒలింపియాడ్ పరీక్షల్లో తమ విద్యార్థులు అధిపత్యాన్ని మరో మారు నిరూపించాయని అకడమిక్ డైరెక్టర్ సీమ తెలిపారు. ఇటీవల విడుదలైన కాట్ డా.ఎఎస్ రావ్ అర్ఎంఎ ఇన్‌టెన్సో ప్రతిష్టాత్మకమైన ఒలింపియాడ్‌లో కరునడా శ్రీ చైతన్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు, తల్లితండ్రులకు విద్యా సంస్థల అధినేత బిఎస్.రావు అభినందించారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, ADONI
E.P.No.41/2016 in O.S.No.41/2015

Between:-
K.Thayamma, W/o.K.Ramanna, Aged about 60 years, Hindu, R/o.D.No.4/251, Ganesh Circle, Adoni. ...Decree-Holder

AND

K.Ganesh, S/o.K.Ramanna, aged about 30 years, Hindu, R/o.D.No.1/35, A.P.Housing Board, Adoni. ...Judgment Debtor

SALE

Whereas the Decree-Holder brought the E.P. Schedule mentioned property for sale and the above E.P. is posted to 19-01-2018 for sale of the E.P. Schedule mentioned property. The intending bidders may come and bid in the auction which will be held on 19-01-2018, between 10.30 A.M. to 5.00 P.M. in this Hon'ble Court.

SCHEDULE

Land situated within the Regn. Dist. of Kurnool and Sub-Regn. Dist. of Adoni in Yerigeri Village, bearing Sy.No.14-D, Extent Ac.0.73 Cents out of Ac.2.15 Cents towards southern side.

Boundaries:-
East: Land of Varalakshmi
West: Land of Bhaskara Reddy
North: Land of Yerigeri Somi Reddy
South: Vanka
Out of this Half portion ½ share of land Ac.0.73 Cents

Decree-Holder's Value is Rs.1,00,000/-
Amin's Value is Rs.1,45,000/-
Sub-Registrar' Value is Rs.1,40,000/-
//By Order of the Court//
K.Md.Mazharul Huq,
Advocate for Decree-Holder, ADONI.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, ADONI
E.P.No.42/2016 in O.S.No.40/2015

Between:-
K.Thayamma, W/o.K.Ramanna, Aged about 60 years, Hindu, R/o.D.No.4/251, Ganesh Circle, Adoni. ...Decree-Holder

AND

K.Varalakshmi, W/o.K.Ganesh, aged about 25 years, Hindu, R/o.D.No.1/35, A.P.Housing Board, Adoni. ...Judgment Debtor

SALE

Whereas the Decree-Holder brought the E.P. Schedule mentioned property for sale and the above E.P. is posted to 19-01-2018 for sale of the E.P. Schedule mentioned property. The intending bidders may come and bid in the auction which will be held on 19-01-2018, between 10.30 A.M. to 5.00 P.M. in this Hon'ble Court.

SCHEDULE

Land situated within the Regn. Dist. of Kurnool and Sub-Regn. Dist. of Adoni in Yerigeri Village, bearing Sy.No.14-D, Extent Ac.0.73 Cents out of Ac.2.15 Cents towards southern side.

Boundaries:-
East: Land of Susheela
West: Land of Ganesh
North: Land of Yerigeri Somi Reddy
South: Vanka
Out of this Half portion ½ share of land Ac.0.73 Cents

Decree-Holder's Value is Rs.1,00,000/-
Amin's Value is Rs.1,45,000/-
Sub-Registrar's Value Rs.1,40,000/-
//By Order of the Court//
K.Md.Mazharul Huq,
Advocate for Decree-Holder, ADONI.

విద్యార్థి ఆత్మహత్య

డోన్ : పట్టణంలోని ఎస్‌కెపి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. డోన్ పట్టణ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సుందర్‌సింగ్ కాలనీకి చెందిన ఈశ్వరయ్య, లక్ష్మీదేవి కుమారుడు వెంకటస్వామి(15) పట్టణంలోని ఎస్‌కెపి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

కోలుకోలేక వ్యక్తి మృత్యువాత

కర్నూలు క్రైం : కారు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన వ్యక్తి చికిత్స పొందతూ మృతి చెందాడు. తాలూకా ఎస్ఐ గిరిబాబు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం, రాకెట్ల గ్రామానికి చెందిన కదిరిబెంచి రామాంజనేయులు (35) తన తండ్రి అనారోగ్యానికి గురైతే చికిత్స నిమిత్తం ఐదు రోజుల కిందట కర్నూలు ప్రభుత్వాసుపత్రికి వచ్చాడు. బుధవారం తన సొంత ఊరుకు వెళ్లాలని, బస్సులో కాకుండా జాతీయ రహదారిలో లారీలో వెళదామని నిర్ణయించుకుని జాతీయ రహదారికి చేరుకున్నాడు. రాత్రి 10 గంటలప్పుడు మానస ఢాబా వద్ద రోడ్డు దాటుతుండగా డోన్ వైపు నుంచి కర్నూలుకు వస్తున్న కారు వేగంగా ఢీకొనడంతో తీవ్రంగా గాయాలపాలై ప్రభుత్వా సుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో మృతి చెందాడని, ఢీకొన్న కారు నగరానికి చెందిన నందకిషోర్‌దిగా గుర్తించామని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ద్విచక్ర వాహనాలు ఢీ

ఒకరు మృతి - మరొకరి పరిస్థితి విషమం

కర్నూలు క్రైం : ముందు వెళుతున్న ద్విచక్రవాహనాన్ని వెనుకనుంచి వేగంగా వచ్చిన మరో ద్విచక్రవాహనం ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతి చెందగా, ఒక యువకుని పరిస్థితి విషమంగా ఉందని తాలూకా ఎస్ఐ గిరిబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మద్దూరు నగర్‌కి చెందిన బాలరాజు (60)కు గోరంట్ల లక్ష్మి వెంచర్ పక్కన 11 ఎకరాల స్థలం ఉంది. ఆ స్థలం సర్వే నిమిత్తం గురువారం ఉదయం తన స్నేహితుడు శివారెడ్డితో కలిసి తన బైక్‌లో అక్కడికి వెళ్ళాడు. పని ముగించుకుని తిరిగి వస్తుండగా కొత్త టోలు రోడ్డులో స్కందవెంచర్ సమీపంలోని ఎంజి వెంచర్ వద్ద వెనుకవైపు నుంచి వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీకొనడంతో బాలరాజు తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. అవేంజర్‌బైక్‌ను నడుపుతున్న క్రిష్ణానగర్‌కి చెందిన సాయిచరణ్‌కు గాయాలయ్యాయి. ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనలో మృతి చెందిన బాలరాజుతో పాటు ఉన్న అతని స్నేహితుడు శివారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

చర్చి గోడ కూలి మహిళ మృతి

ఆలూరురూరల్ : మండలంలోని అరికెర గ్రామంలో ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న చర్చి గోడ కూలి బీము మీదపడటంతో ఉసేనమ్మ(48) అనే మహిళ మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. హెడ్‌కానిస్టేబుల్ ఏసేపు తెలిపిన వివరాల ప్రకారం... హాలహర్వి మండలం విరుపాపురం గ్రామానికి చెందిన తిక్కప్ప భార్య హుసేనమ్మ కూతురిని చూసేందుకు అరికెర గ్రామానికి వచ్చింది. ఉదయం చర్చి వద్ద కూర్చొని విశ్రాంతి తీసుకుంటుండగా ఆకస్మాత్తుగా చర్చి గోడ కూలి కాంక్రీట్ బీము ఆమెపై పడటంతో అవయవాలు నుజ్జునుజ్జయ్యాయి. కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు గ్రామస్తులను కంటతడి పెట్టించింది. బాధితురాలి కుటుంబం పేద కుటుంబం కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్స్ పంపిణీ

ప్రజాశక్తి- కర్నూలు అర్బన్

అమెరికాకు చెందిన షిర్డిసాయి గమన మందిర్, సెరూడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మిలిటరి కాలనీలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎడ్యుకేషన్ కిట్లను ప్రధానోపాధ్యాయిని విజయమ్మ విద్యార్థులకు పంపిణీ చేశారు. సెరూడ్స్ సంస్థ కార్యనిర్వహణ అధికారి మల్లికార్జున, పిఇటి బాష, జ్ఞానేశ్వర్, అఖిల్, లాజర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రత అవసరం : కలెక్టర్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ, ఎమ్మెల్యే ఎస్వీ.మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం నగరంలోని 7, 8, 9వ వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం సాగింది. కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతపై పెద్దమార్కెట్ నుంచి చిన్నమార్కెట్ వరకూ కెవిఆర్ కళాశాల విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ సత్యనారాయణ, ఎమ్మెల్యే ఎస్వీ.మోహన్‌రెడ్డి, పురపాలక శాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ రమణి, మున్సిపల్ కమిషనర్ హరినాథరెడ్డి హాజరయ్యారు. బహిరంగ మల, మూత్రవిసర్జన చేయడం పూర్తిగా నిషేధించాలని ర్యాలీలో నినాదాలు చేశారు. అనంతరం నిర్వహించిన కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని చెప్పారు. నగరంలో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే నెలరోజుల్లోపు పరిష్కరిస్తామని తెలిపారు. ఇళ్లు, పింఛన్, రేషన్‌కార్డు లేకుండా నగరంలో ఎవరూ ఉండడానికి వీల్లేదని చెప్పారు. ప్రభుత్వం పేదలకు కట్టించే ఇళ్లు నాణ్యతతో కూడినవన్నారు. నగరంలోని మున్సిపల్ పాఠశాలలను ప్రయివేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రద్దీగా ఉండే చిన్నమార్కెట్ ప్రాంతంలో రోడ్ల విస్తరణ చేపట్టేందుకు స్థానికులు సహకరించాలని కోరారు. 10 అడుగుల స్థలం ఇస్తే రోడ్లను సౌకర్యంగా చేస్తామన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ జాయింట్ డైరెక్టర్ రమణి మాట్లాడుతూ... పురసేవ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని కోరారు. సమస్యలు పరిష్కరించాలని అధికారుల చుట్టూ తిరగకుండా పురసేవ యాప్ ద్వారా సమస్యలను ఫొటో తీసి అప్‌లోడ్ చేయాలని సూచించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ హరినాథరెడ్డి మాట్లాడుతూ... ప్రజలందరూ పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలన్నారు. మరుగుదొడ్డి లేని వారు వెంటనే నిర్మించుకోవాలని చెప్పారు. స్మార్ట్‌సిటీలో భాగంగా చిన్నమార్కెట్, పెద్దమార్కెట్‌ను మార్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు. నగరంలో అర్హులందరికీ పింఛన్లు అందజేస్తామన్నారు. సాధికారమిత్రలు ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అర్థమయ్యేవిధంగా తెలియజేయాలన్నారు. అనంతరం అర్హులకు రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా కార్డులు పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతం చేసి పోషకాహారం తీసుకోవాలని చెప్పారు. రాయలసీమ ఐజి మహ్మద్ ఇక్బాల్, మున్సిపల్, రెవెన్యూ, హౌసింగ్, వైద్య, విద్య, స్త్రీ, శిశుసంక్షేమ, అటవీశాఖ, ఐసిడిఎస్, తదితర శాఖల అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు సిపిఎం పరామర్శ

మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

ప్రజాశక్తి-ఆలూరురూరల్/హొళగుంద

ఆస్పరి వద్ద మినీ లారీ బోల్తా పడి మృతి చెందిన హొళగుంద మండలం కొత్తపేట గ్రామంలో కుటుంబ సభ్యులను సిపిఎం జిల్లా నాయకులు బి.రామాంజనేయులు, పి.ఎస్.రాధాకృష్ణ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు, వ్యవసాయ కూలీలు పొట్టచేత పట్టుకుని వలస వెళ్లి ఎందరో మరణిస్తున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. కొత్తపేటకు చెందిన ఏడుగురు మృతి చెందడం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయని తెలిపారు. అధికారులు క్షతగాత్రులకు మెరుగైన చికిత్స చేయించడంలో విఫలం చెందారన్నారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించి, రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గాయపడిన వారు ఆస్పత్రిలో లేకుండా గ్రామంలోనే చికిత్స చేయించుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం బహిర్గమవుతుందన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి పేద వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం డివిజన్ నాయకులు హనుమంతు, ఎస్ఎఫ్ఐ నాయకులు గిరి, రాముడు పాల్గొన్నారు.

'సిద్ధాపురం' ప్రారంభాన్ని పండగలా చేయాలి : ఎమ్మెల్యే

ఆత్మకూరు : ఈనెల 7న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభం కానుందని, ఈ కార్యక్రమాన్ని పండగలా నిర్వహించాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం టిడిపి కార్యాలయంలో మండలస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు మండలంలో 7న ఒక పండగ వాతావరణం కనిపించాలని తెలిపారు. ప్రతి గ్రామం నుంచి ఈ కార్యక్రమానికి వాహనాల్లో తరలిరావాలని కోరారు. ముఖ్యమంత్రి ఈ ప్రాంతానికి వస్తుండడంతో సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభోత్సవంపై ప్రతి ఒక్కరూ ప్రజలకు వివరించాలని సూచించారు. టిడిపి మండల అధ్యక్షుడు బివి.కృష్ణగౌడు, సింగిల్‌విండో అధ్యక్షులు జడ్.శ్రీనివాసురెడ్డి, మాజీ ఎంపిపి వంగాల శివరామిరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ తిరుపమయ్య, టిడిపి నాయకులు నాగార్జునరెడ్డి, పాములపాడు టిడిపి నాయకులు హాజరయ్యారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

ఆత్మకూరు : ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ఆర్‌టిసి బస్టాండ్ ఎదుట విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు శివశంకర్ మాట్లాడారు. పట్టణానికి దూరంగా ఉన్న డిగ్రీ కళాశాల విద్యార్థులు రోజూ సకాలంలో పాఠశాలకు వెళ్లలేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఆర్‌టిసి అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్‌టిసి సిఐ రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీఇచ్చారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కె.దినేష్, విజయ్, సురేష్, మోహన్‌రాజు, శ్రీరాములు, గంగాధర్, శివ, అరవింద్, భరత్, వాసు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై ర్యాలీ

బండిఆత్మకూరు : బండిఆత్మకూరులో గురువారం తహశీల్దార్ సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకునేలా ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరుతూ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుధాకర్ మాట్లాడారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకొని అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజారోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. విద్యార్థులు, ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

'దారి'ద్ర్యం

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

జూపాడుబంగ్లా మండలంలోని పలు గ్రామాల్లో అంతర్గత రహదారుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. ప్రజలు బజార్లలో అడుగు పెట్టాలంటే బెంబేలెత్తిపోతున్నారు. వర్షాకాలమొస్తే రోడ్లన్నీ చిత్తడిగా మారుతున్నాయి. రహదారులు బురదమయంగా మారడంతో గ్రామాల్లో పరిశుభ్రత లోపించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని పారుమంచాల గ్రామంలో అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. ప్రధానంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వాస్పత్రికి వెళ్లే రహదారి గుంతలమయమైంది. చిన్నపాటి చినుకులు కురిస్తే చిత్తడి, ఎండకాస్తే దుమ్ము, ధూళితో విద్యార్థులు, రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గ్రామ శివారులో ఉన్న పాఠశాలకు, ఆస్పత్రికి వెళ్లేందుకు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఈ దారిలో ట్రాక్టర్లు, వాహనాలు వెళ్లడంతో రోడ్లపై గుంతలు పడి నడవడానికి అవస్థలు పడుతున్నారు. ఈ దారిలో ఉన్న మలుపు వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పాఠశాలకు వెళ్లే రహదారి బురదగా మారడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు వెళ్లడానికి అవస్థలు పడుతున్నారు. స్కూల్, ఆస్పత్రికి వెళ్లే ఈ రహదారిని సిసి రోడ్లుగా మార్చాలని, అవసరమున్న చోట మురుగు కాల్వలు నిర్మించాలి స్థానికులు కోరుతున్నారు.

జన్మభూమిలో అధికారుల నిలదీత

ఓర్వకల్లు : సోలార్ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం, గ్రామస్తులకు పునరావాసం కల్పించాలని బాధితులు డిమాండ్ చేశారు. భూములు కోల్పోయి మూడేళ్లయినా ఇప్పటికీ పరిహారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న రెవెన్యూ యంత్రాంగంపై భూనిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం ఇచ్చి గ్రామంలోని వ్యవసాయ కూలీలు, చేతి వృత్తిదారులకు పునరావాసం కల్పించాలని భూనిర్వాసితుల కమిటీ నాయకులు బి.నాగన్న, చంద్రబాబు నాయుడు, మల్లమ్మ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం శకునాలలో జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో డిఇఒ తాహెరాసుల్తానా, తహశీల్దార్ రజనీకుమారిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధితుల సమస్యలను భూనిర్వాసిత కమిటీ నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పునరావాసం, రైతుల పరిహారం గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అధికారులు హామీఇచ్చారు. గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని, ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు, పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించడం లేదని అధికారులకు తెలిపారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, ఎన్‌టిఆర్ గృహాల కోసం అనేకసార్లు అర్జీలు పెట్టుకున్నప్పటికీ పట్టించుకోవడం లేదని ప్రజలు తెలిపారు. సిఐటియు మండల నాయకులు షాజహాన్, రైతులు మల్లమ్మ, రమాదేవి, మహేష్ పాల్గొన్నారు.

ఎఫ్‌సి లేటు ఫీజు రద్దు చేయాలి



కర్నూలు సిటీ : రాష్ట్ర ప్రభుత్వం గతేడాది ఆటోలపై ఎఫ్‌సి లేటు ఫీజు రూ.50లను రద్దు చేయాలని ఎపి ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ఎదుట ఆటో డ్రైవర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఎపి ఆటోవర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రాధాకృష్ణ, కె.ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో కార్మికులకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాయని తెలిపారు. అధికారంలోకి వచ్చాక ఆటో కార్మికులను వేధింపులకు గురి చేస్తూ ఆటో ఎఫ్‌సిలకు లేటు ఫీజు భారీగా పెంచడంతో రూ.18వేలు చెల్లించాల్సి వస్తోందన్నారు. ప్రమాదాలకు ఆటోడ్రైవర్లే ప్రధాన కారణమని, వారే బాధ్యులని పేర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోటార్ వాహన బిల్లును తీసుకురావాలని చూస్తున్నాయని చెప్పారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి పోరాడతామని తెలిపారు. ఆటో యూనియన్ జిల్లా నాయకులు రామాంజనేయులు (విజయ్), మాలిక్, పి.మహిమూద్, పసుపుల వెంకట్రాముడు, టాటా మ్యాజిక్ మద్దిలేటి, మను, చెన్నయ్య, రాజేఖర్, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

అండగా ఉంటాం

నక్కలదిన్నె దళిత బాధితులకు మద్దతుగా విజయవాడలో సమావేశం

నాయకులు గ్రామానికి రాకపోవడం బాధాకరం

దేశంలోని హిందూమతంలోనే అంటరానితనం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి - రుద్రవరం

'మీరు ఎవరికీ భయపడాల్సిన పనిలేదు. మీకండగా మేమున్నాం. మీకు ఏ ఇబ్బంది వచ్చినా మాకు సమాచారం ఇవ్వండి' అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. గురువారం కర్నూలు జిల్లా రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామంలోని బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ముందుగా సంఘటనకు సంబంధించిన పూర్వాపరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రస్తుతం నక్కలదిన్నె సంఘటన గతంలో పశ్చిమ గోదావరిలోని గరగపర్రు సంఘటనను గుర్తుచేస్తోందని తెలిపారు. నక్కలదిన్నె గ్రామంలోని దళితులను సాంఘిక బహిష్కరణకు గురి చేసిన వారికి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు శుక్రవారం లేఖ రాస్తామని తెలిపారు. అలాగే నక్కలదిన్నె బాధితులకు మద్దతుగా సంఘీభావం తెలిపే విధంగా విజయవాడలో శనివారం ప్రజా, దళితసంఘాలతో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంఘటన దేశవ్యాప్తంగా తెలిసేలా చేస్తామన్నారు. బాధితులు గట్టిగా నిలబడాలని, అందుకు పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తామని తెలిపారు. నక్కలదిన్నె బాధితులను విజయవాడకు తీసుకురావాలని స్థానిక సిపిఐ నాయకులు భాస్కర్‌కు సూచించారు. గతంలో మహారాష్ట్రలో దళితులపై ఇలాగే జరిగితే రాష్ట్రం మొత్తం బంద్ నిర్వహించారన్నారు. వెట్టి పని చేయలేదని గ్రామంలోని రైతులు దళితులను కూలీకి పిలవకపోవడం, నిత్యావసర వస్తువులు ఇవ్వకుండా చేయడం, నీటి సరఫరా నిలిపేయడం దారుణమన్నారు. అధికారులు గ్రామానికి వచ్చి వెళ్లాక కూడా కూరగాయలు అమ్మేవారు కాలనీకి రాకపోవడం, దళితులకు సంబంధించిన పాలను తీసుకోకపోవడం అన్యాయమని తెలిపారు. నియోజకవర్గంలో జరిగిన ఈ విషయంపై రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి అఖిలప్రియతో మాట్లాడతామని చెప్పారు. బాధిత కుటుంబాలను ఆమె పరామర్శించాల్సిందన్నారు. బహిష్కరణకు గురైన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సదుపాయాలు అందించేలా కృషి చేస్తామన్నారు. దళితులకు అండగా ఎవరూ లేరని భయపడాల్సిన పని లేదని తెలిపారు. అండగా తామున్నామని, అవసరమైతే పోరాటం చేస్తామని భరోసా ఇచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమలింగప్ప, సిపిఐ నంద్యాల నియోజకవర్గ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి చౌడప్ప, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగరాముడు, న్యాయవాది ఓబులేసు, ఎఐఎస్ఎఫ్ నంద్యాల డివిజన్ కార్యదర్శి ధనుంజయుడు, ఎఐటియుసి ఆళ్లగడ్డ నాయకులు తులసీరామయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు మంత్రి భూమి పూజ

ప్రజాశక్తి -ఆళ్లగడ్డ రూరల్

పట్టణంలో రూ.23 లక్షలతో అభివృద్ధి పనులకు నగర పంచాయతీ కమిషనర్ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పర్యాటక మంత్రి భూమా అఖిలప్రియ భూమిపూజ చేశారు. నగర పంచాయతీ కార్యాలయం వద్ద నుంచి వకుళానది వరకు రూ.8.5 లక్షలతో మురికి కాల్వ నిర్మాణానికి, తహశీల్దార్ కార్యాలయం గేటు వద్ద నుండి వకుళానది వరకు రూ.8.5 లక్షలతో మురికికాల్వ నిర్మాణం అమ్మవారిశా వెనుక రూ.లక్షతో సిసి రోడ్డు నిర్మాణానికి, పెద్దన్న వీధిలో రూ. 5 లక్షలతో సిసి రోడ్డు, మురికికాల్వ నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. నగర పంచాయతీ ఛైర్మన్ ఉషారాణి, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బివి రామిరెడ్డి, పుట్టాలమ్మ దేవస్థానం ఛైర్మెన్ అంబటి మహేశ్వరరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ బాచ్చాపురం శేఖర్‌రెడ్డి, అనంత రామసుబ్బారెడ్డి, షరీఫ్, సింగం వెంకటేశ్వరరెడ్డి, కౌన్సిలర్లు సలాం, వీరన్న పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న మంత్రి భూమా అఖిలప్రియ

బయటి జనం ఎక్కువ - ఊరి జనం తక్కువ

-లబ్ధిపొందిన నేతలు దూరం
- యర్రగుంట్ల జన్మభూమి విడ్డూరం

ప్రజాశక్తి - శిరువెళ్ల

టిడిపి ప్రభుత్వం పార్టీ అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ, వారి సిఫారస్‌లకే ప్రభుత్వ పథకాలు మంజూరు చేస్తుంది. రాజకీయ పార్టీలకు దూరంగా ఉంటూ టిడిపికి దగ్గర కావాలనుకున్న ప్రజలను సైతం దూరం నెట్టి పథకాల పంపిణీలో అక్రమాలకు పచ్చజెండా ఊపుతూ పార్టీకి దగ్గరయ్యే వారిని సైతం దూరం పెడుతున్న సంఘటనలు నేడు జరుగుతున్న జన్మభూమి కార్యక్రమం తేటతెల్లమవుతుంది. శిరువెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి కార్యక్రమానికి యర్రగుంట్ల, వెంకటాపురం గ్రామాలకు చెందిన ప్రజలు అతితక్కువగా, ఇతర గ్రామాల ప్రజలు ఎక్కువగా పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా, మధ్యాహ్న భోజన వంట ఏజన్సీలు, పెన్షన్లు, ప్రభుత్వ గృహాలు, సబ్సిడీ రుణాలు, వ్యవసాయ యంత్ర పరికరాలు, పిఎం రిలీఫ్ ఫండ్ తదితర అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకున్న వారు సగానికి సగం మంది మంత్రి పర్యటనకు దూరమయ్యారు. పథకాల అమలులో పారదర్శకత లోపించడం వల్ల తగిన చర్యలు తీసుకోవాలని పార్టీ వర్గాలు అభిప్రాయ పడుతున్నారు. శిరువెళ్ళ మండలంలో 2వ తేదీ నుంచి జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాలను విద్యార్థులే విజయవంతం చేస్తున్న వాస్తవాన్ని గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. యర్రగుంట్లకు వచ్చిన మంత్రి అఖిలప్రియ ట్రాక్టర్ నడిపారు. విద్యార్థులు, నాయకుల మధ్య ట్రాక్టర్ తోలారు. ఆళ్ళగడ్డ మార్కెట్‌యార్డు ఛైర్మన్ బివి రామిరెడ్డి, మాజీ ఎంపిపి శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



ట్రాక్టర్ నడుపుతున్న మంత్రి అఖిలప్రియ

డ్రైవర్లకు స్టాప్ వాష్

చాగలమర్రి : స్థానిక టోల్ ప్లాజావద్ద జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు హెడ్‌సి శ్రీనివాసులు ఆధ్వర్యంలో డ్రైవర్లకు స్టాప్ వాష్ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ రహదారిపై ప్రక్కన వాహన దారులను ఆపి ముఖాలను వాష్ చేయించారు. అనంతరం వారికి టీని అందించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు.

ఫాతిమా విద్యార్థులకు న్యాయం చేయాలి : ఆవాజ్

ప్రజాశక్తి - నంద్యాల

కడప ఫాతిమా మెడికల్ కాలేజీలోని మెడిసిన్ మొదటి సంవత్సరం పూర్తి చేసిన వంద మంది ముస్లిం విద్యార్థులకు న్యాయం చేస్తామని సిఎం హామీ ఇచ్చారని, అది నేటికి నెరవేర్చకపోవడం అన్యాయమని, ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ఫాతిమా కాలేజీ విద్యార్థులకు న్యాయం చేయాలని ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి ముర్తుజా డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఫాతిమా మెడికల్ కాలేజీ గుర్తింపు రద్దు కావడంతో ఆ కాలేజీ విద్యార్థులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు న్యాయం చేస్తామని ఇచ్చిన మాట తప్పారని, ఆందోళనతో విద్యార్థులు హైదరాబాద్ అమరావతిలో నిరాహార దీక్ష చేయడం, టవర్లు ఎక్కి ఆత్మహత్యలు చేసుకుంటామంటే ప్రభుత్వం న్యాయం చేయడానికి బదులు సిఎం ఫేసీ ఉన్నతాధికారులు గిరిజాశంకర్ వ్యక్తిగత కార్యదర్శి సత్యనారాయణ ద్వారా బెదిరింపులకు గురి చేశారన్నారు. మైనార్టిలకు అండగా ఉంటాం, అన్నివిధాలుగా సహకరిస్తామన్న మాటలకు అర్థం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైన నంద్యాల ఉప ఎన్నికల్లో ఫాతిమా కాలేజీ విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో ఆవాజ్‌గా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని స్పష్టం చేశారు.

త్వరలో ఆళ్లగడ్డకు 100 పడకల వైద్యశాల

-అమ్మ, నాన్న ఆశయాలు నెరవేరుస్తా
- మంత్రి భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ : పేద ప్రజల కోసం ఆళ్లగడ్డలో త్వరలో 100 పడకల వైద్యశాల ఏర్పాటు చేస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. జన్మభూమి - మాఊరు కార్యక్రమం గురువారం పట్టణంలోని అమ్మవారిశాల వద్ద నగర పంచాయతీ కమిషనర్ వెంకటరామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ అమ్మనాన్నలు భూమా నాగిరెడ్డి, భూమా శోభానాగిరెడ్డి ఆళ్లగడ్డలో వున్న 30 పడకల వైద్యశాలను 100 పడకలకు చేయాలనుకున్న వారి ఆశయం త్వరలోనే నెరవేరబోతోందన్నారు. నాబార్డు నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ వార్డులో రూ.40 లక్షలు ఖర్చు చేసి రోడ్లు, అభివృద్ధి పనులు చేశామన్నారు. పట్టణంలో స్థలం వుండి ఇళ్లు లేని వారు 1442 మంది ఉన్నారని, వారికందరికి మంజూరయ్యాయని చెప్పారు. స్థలం, ఇళ్లు లేక ఉన్న వారు 2284 మంది ధరఖాస్తులు చేసుకున్నారని పేర్కొన్నారు. మొలకలవాగులోని మురికిని తొలగించేందుకు రూ.3 కోట్లు మంజూరయ్యాయన్నారు. అహెూబిలం సమీపంలోని గండ్లేరు వద్ద నుంచి రూ.72 కోట్లతో పైప్‌లైన్ వేయించి, ఇంటింటికి కొళాయి వేయించి నీటి సమస్యను తగ్గిస్తామన్నారు. ముందుగా సిడిపిఒ పద్మావతి ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు చేశారు. మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బి వి రామిరెడ్డి. నగర పంచాయతీ ఛైర్మెన్ ఎద్దుల ఉషారాణి, డిటి శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ బాచ్చాపురం శేఖర్‌రెడ్డి, పుట్టాలమ్మ దేవస్థానం ఛైర్మెన్ అంబటి మహేశ్వరరెడ్డి, గృహనిర్మాణశాఖ ఈఈ సుధాకర్‌రెడ్డి, డిఈ సుబ్బారెడ్డి, సింగం వెంకటేశ్వరరెడ్డి, అనంత రామసుబ్బారెడ్డి, షరీఫ్, కౌన్సిలర్లు సలాం, శివయ్య, నరసింహులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వినోద్‌కుమార్, టి ఎం సి వేణుగోపాల్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి భూమా అఖిలప్రియ

నంద్యాల క్రైం : నంద్యాల పట్టణం 12వ వార్డు చాంద్‌బాడలో గురువారం జన్మభూమికార్యక్రమం నిర్వహించినట్లు 12వ వార్డు టిడిపి కౌన్సిలర్ ఎస్ఎండి హనీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఎస్ఎండి హనీఫ్ మాట్లాడుతూ టిడిపి హయాంలో పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. 12వ వార్డు చాంద్‌బాద్‌బాడలో రేషన్‌కార్డుల కోసం 18, పెన్షన్ల కోసం 22 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అనంతరం చంద్రన్న బీమా పథకం కింద మంజూరైన 90బాండ్లను పంపిణీ చేశారు. మాజీ కౌన్సిలర్ సలాముల్లా, డిఇ ఇఫ్తికార్ అహమ్మద్, ఎం.వహిద్, ఎస్.మాలి, ప్రభుత్వ అధికారులు, విద్యుత్, ఐసిడిఎస్, రెవెన్యూ, వైద్యఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, టిడిపి కార్యకర్తలు మన్సూర్, ఖలీల్, పుల్లయ్య, కరీం, సాదిక్, ఆలీ, ఆరీఫ్‌, మాలి, ఖాజాన్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టిందని శాసనమండలి ఛైర్మన్ ఎన్ఎండి ఫరూక్, ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 9 నుంచి 14వ వార్డులో జన్మభూమి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో ఉన్న సమస్యలను తెలుపుతూ జన్మభూమి సభలో దరఖాస్తు చేసుకోవాలని, ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, పెన్షన్లు మొదలైన వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం జరుగుతుందని చెప్పారు. రోడ్ల విస్తరణలో నష్టపోయిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని, షాపులు కోల్పోయిన వారికి డ్రిప్ సిస్టం ద్వారా షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ గంగిశెట్టి విజయకుమార్, కౌన్సిలర్లు, అసిస్టెంట్ కమీషనర్ మోదకొండ, విద్యుత్ ఎడిఇ నాగరాజు, సిడిపిఓ ఏగ్నేస్ ఏంజల్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

చాగలమర్రి : జన్మభూమి కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని సమస్యలు పరిష్కారమవుతాయని మండల నోడల్ అధికారి సంజీవరాజు తెలిపారు. శెట్టీవీడు, చింతలచెరువు గ్రామాల్లో ఆయాగ్రామాల సర్పంచులు నరసింహారెడ్డి, సుబ్బలక్షుమ్మల అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం డిశెట్టీవీడులో సర్పంచి నరసింహారెడ్డి, చింతలచెరువులో సర్పంచి సుబ్బలక్షుమ్మ సంక్షేమ పథకాలను అందజేశారు. నాయకులు సుబ్బారెడ్డి, హనుమంతరెడ్డి ఎంపిడిఒ రాణెమ్మ, తహశీల్దార్ మాలకోండయ్య, ఎంఇఓ అనురాధ, ఏఇలు సిద్దారెడ్డి, కోండారెడ్డి, మద్దిలేటి, పశువైద్యాదికారి పుల్లయ్య, పాల్గొన్నారు.

శిరువెళ్ల : స్థానిక చెన్నూరు గ్రామంలో విఆర్ఒ భాస్కర్‌రెడ్డి, సర్పంచి నాగభూషణం రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జన్మభూమి - మా ఊరు పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా చెక్కభజన, గేయాలు, ఆటల పోటీలు, క్రీడలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామంలో జన్మభూమి కార్యక్రమం పండగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థులు, గ్రామస్తులు, పొదుపు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

గోస్పాడు : సమస్యలు పరిష్కరించడానికే జన్మభూమి అని ఎంపిడిఒ సుగుణశ్రీ తెలిపారు. మేజర్ గ్రామ పంచాయతీ అయిన యాళ్లూరు గ్రామంలో నోడల్ అధికారి నాగరాజు, సర్పంచి వరలక్ష్మి ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు. తహసీల్దార్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ యాళ్లూరు గ్రామంలో 518మరుగుదొడ్లు కట్టించాలని, 76మాత్రమే పూర్తయ్యాయన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ అశోక్‌కుమార్, ఎపిఒ రామలక్ష్మమ్మ, వైస్ ప్రసిడెంట్ గంగుల వెంకటరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ : మండలంలోని సుద్దమల్ల, రూపనగుడి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. సుద్దమల్లలో ఎంపిడిఒ మహేష్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు. బాబుల్‌రెడ్డి అనే రైతుకు రైతురథం పంపిణీ చేశారు. రూపనగుడిలో తహసీల్దార్ మోజేష్ ప్రసన్ పాల్గొన్నారు.డాక్టర్ భారతి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న హనీఫ్





చింతలచెరువులో సంక్షేమ పథకాలను అందజేస్తున్న సర్పంచి సుబ్బలక్షుమ్మ



అవగాహన కల్పిస్తున్న ఎడిఎ వరప్రసాద్

మినుము సాగుపై రైతులకు అవగాహన

ఆళ్లగడ్డ : మండలంలోని ఆర్ క్రిష్ణాపురం గ్రామంలో మినుము సాగుపై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం మినుము సాగులో కొత్త వంగడాలు వచ్చాయన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం వారు ఆర్ క్రిష్ణాపురంకు చెందిన 26 మంది రైతులకు మినుము సాగులో టిబిటి 104, ఎల్‌బిజి 787 రకాలను ఇచ్చారన్నారు. రైతులు సాగుచేసి మంచి ఫలితాలను సాధించారన్నారు. ఈ రకం వంగడాలు పల్లాకు తెగులును, వర్షాభావ పరిస్థితులను తట్టుకుంటుందన్నారు. రైతులు ఇలాంటి రకాలను సాగుచేయాలన్నారు. కెవికె అధికారులు ధనలక్ష్మి, బాలరాజు, నంద్యాల ఆర్ఎఆర్ ఎస్ శాఖ అధికారులు జాఫర్, త్రివిక్రమ్ పాల్గొన్నారు.

శ్మశానానికి స్థలం కేటాయించాలని వినతి

ఆళ్లగడ్డ రూరల్ : పేరాయిపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన వారు శ్మశానానికి స్థలం కేటాయించాలని జన్మభూమిలో వినతిపత్రం సమర్పించారు. గురువారం పేరాయిపల్లెలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి రత్నమయ్య ఆధ్వర్యంలో కాలనీవాసులు వినతి సమర్పించారు. కాలనీలో స్మశానానికి సెంటు స్థలం కూడా లేదని ఎవరైనా చనిపోతే పాతిన స్థలంలోనే మళ్లీ పాతిపెట్టాల్సి వస్తోందన్నారు. కావునా శ్మశానానికి ఒక ఎకరం స్థలం కేటాయించాలన్నారు.

ప్రజలను మభ్యపెట్టేందుకే జన్మభూమి

నంద్యాల :ప్రజలను మభ్యపెట్టడానికి జన్మభూమి పేరుతో సభలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా నాయకులు మస్తాన్‌వలి విమర్శించారు. సిఎం ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతిపై ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చారో జన్మభూమి సభల్లో స్పష్టంగా తెలియజేయాలని ఆయనా డిమాండ్ చేశారు. గురువార ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. నిరుద్యోగ భృతికి కేటాయించిన రూ.500కోట్లు ఏమయ్యాయో శాసనమండలి ఛైర్మన్ ఎన్ఎండి ఫరూక్, ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి తెలపాలన్నారు. పట్టణ ప్రాంతంలో ఇల్లు కట్టుకోవడానికి ఎంతమందికి రుణాలు ఇచ్చారో తెలపాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టిలకు రుణాలు ఎంతమందికి ఏఏ వార్డుల్లో ఇచ్చారో తెలపాలని, నిజాయితీ పాలనపై స్పష్టమైన వైఖరి తెలపాలని, లేకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కర్నూలు
శుక్రవారం 05 జనవరి 2018

లిగమెంట్ తెగితే ఏం చేయాలి

ఆర్థోపెడిక్ డాక్టర్ విజయకృష్ణారెడ్డి సలహాలు, సూచనలు.....



ప్రజాశక్తి -కర్నూలు సిటీ

కర్ర మీద కర్ర నిలబెట్టలేం. ఒకవేళ నిలబెట్టాలంటే ఏం చేస్తాం? వాటిని నిలబెట్టి.. రెండు పక్కలా.. వీల్కైతే రెంటి మధ్యలో కూడా.. తాళ్లో, మోకులో ఏవో ఒకటి బలంగా బిగించి కడతాం. మన కీళ్ల దగ్గర ఉండే లిగమెంట్లు కూడా సరిగ్గా ఈ తాళ్లలాంటి పాత్రే.. ఇంకా చెప్పాలంటే ఇంతకంటే పెద్ద పాత్రే పోషిస్తుంటాయి! ఒకవ్యైపు ఎముక మీద ఎముక బెసిగిపోకుండా నిలబడేలా చూస్తూనే.. కీలు అటూఇటూ కదులుతుండేందుకు.. స్వేచ్ఛగా వెనక్కీ ముందుకీ ఆడుతుండేందుకు ఈ లిగమెంట్లే మూలాధారంగా నిలుస్తాయి. మరీ ముఖ్యంగా మోకాలి కీలులో వీటి పాత్ర చాలా ఎక్కువ. అందుకే క్రీడల్లో లేదా ప్రమాదాల్లో మోకీలుకు బలమైన దెబ్బ తగిలితే.. ఎముకలు విరగొచ్చు. అంతే కాదు.. ఆ ఎముకలను పట్టి ఉంచే లిగమెంట్లు కూడా దెబ్బతినొచ్చు. అవి చిరగొచ్చు. పూర్తిగా తెగిపోనూ వచ్చు. ఇవే కాదు.. రెండు ఎముకల మధ్యా రబ్బరు కుషన్లలాగా ఉండే మినస్కస్ పొరలు కూడా చిరగొచ్చు, చిట్లిపోవచ్చు. ఈ స్థితిలో దెబ్బ తగిలిన వెంటనే పెద్ద ఇబ్బంది లేకపోయినా.. ఎక్స్‌రేలో అంతా బాగానే ఉన్నట్టనిపించినా.. క్రమేపీ మోకాలు వాచిపోయి అడుగు కదపాలంటే కష్టంగా తయారవ్వచ్చు. కీలు స్థిరత్వం పోయి.. నడుస్తుంటే పట్టు వదిలేస్తున్నట్టనిపించొచ్చు. మోకీలు బిగిసిపోయినట్లవ్వచ్చు. దీంతో నరకం కనిపిస్తుంది. ఇది ఒక రకంగా ఎముక విరగటం కంటే కూడా తీవ్రమైన.. కనబడకుండా ఇబ్బందిపెట్టే సమస్య. ఎముక అతుక్కున్నంత తేలికగా ఈ లిగమెంట్స్ అతుక్కోవు. ఈ స్థితిలో పరిస్థితిపై అవగాహన లేకపోతే.. దీన్ని గుర్తించటం, చక్కదిద్దుకోవటం పెద్ద సమస్యగా తయారవుతుంది.

బంధనాలు భద్రంగా ఉంటేనే..!

మన ఒంట్లోని ప్రతి కీలులోనూ ఎముక బంధనాలుంటాయి. వీటినే 'లిగమెంట్లు' అంటాం. ఇవి కీలులోని రెండు ఎముకలూ ఒకవైపు కదులుతూనే.. బిగువుగా, దగ్గరగా పట్టుకుని ఉండేందుకు దోహదం చేస్తాయి. ఈ బంధనాల వల్ల కీలు కదులుతూనే ఉంటుంది. అలాగని ఎలా పడితే అలా కదిలిపోకుండా, బెసిగిపోకుండా స్థిరంగా కూడా ఉంటుంది. అందుకే కీలుకు లిగమెంట్లు అత్యంత కీలకమైనవి. అయితే వీటితో పాటు.. కీలు మొత్తాన్నీ కప్పి ఉండే కాప్స్యూల్ పొర, కొంత వరకూ కండరాలనూ-ఎముకలనూ పట్టి ఉంచే టెండాన్ల వంటివీ కీలు స్థిరత్వానికి సహకరిస్తుంటాయిగానీ వీటిలో ప్రధాన పాత్ర మాత్రం లిగమెంట్లదే. ఇవి దఢంగా, భద్రంగా ఉంటేనే కీలు చక్కగా కదులుతుంటుంది. మన మోకాలి కీలులో ఈ లిగమెంట్ల పాత్ర మరీ కీలకం. ఎందుకంటే శరీరం బరువు మొత్తాన్నీ ఈ మోకీలే మోస్తుంటుంది, దానిచుట్టూ పెద్దగా దఢమైన కండరాలూ అంతగా ఉండవు. అయినా మనం ఒంటి కాలు మీద కూడా స్థిరంగా నిలబడగలుగుతున్నామంటే అందుకు లిగమెంట్లు, కొంతవరకూ కీలు చుట్టూ ఉండే కాప్స్యూలే మూలం.


మోకీలుకు మూలాధారం 4 లిగమెంట్లు!

మోకీలులో- పైనుంచి వచ్చే తొడ ఎముక (ఫీమర్), కింది నుంచి వచ్చేపిక్క ఎముక (టిబియా).. ప్రధానంగా ఈ రెండూ ఒకదాని మీద మరోటి మడత బందులా ఆడుతుంటాయి. ఇవి ముందుకూ-వెనక్కూ మాత్రమే కాదు.. కొద్దిగా గుండ్రంగా, కాస్త పక్కలకు కూడా కూడా తిరుగుతుంటాయి. దీనివల్ల మనం నడిచేటప్పుడు చటుక్కున అటూఇటూ తిరిగినా, పక్కకు ఒరిగినా.. ఆ అనూహ్యమైన కుదుపును తట్టుకునే శక్తి కీలుకు ఉంటుంది. దీనికింతటి వెసులుబాటును తెచ్చేందుకు కీలులో ప్రధానంగా 4 లిగమెంట్లు ఉంటాయి. రెండు- కీలుకు రెండువ్యైపులా తాళ్లలా గట్టిగా పట్టుకుని ఉండే 'కొల్లేటరల్' లిగమెంట్లు. మరో రెండు- కీలు లోపల రెండు ఎముకల మధ్యలో వాటిని కలుపుతూ ఆకారంలో ముందు నుంచి వెనక్కూ, వెనక నుంచి ముందుకూ బిగువుగా పట్టుకుని ఉంటాయి. వీటిలో ముందు నుంచి వెనక్కి ఉండేదాన్ని 'యాంటీరియర్ క్రూసియేట్ లిగమెంట్ (ఏసీఎల్)' అనీ, అలాగే వెనక నుంచి ముందుకు ఉండేదాన్ని 'పోస్టీరియర్ క్రూసియేట్ లిగమెంట్ (పీసీఎల్)' అనీ అంటారు. మొత్తానికి- కీలుకు మధ్యలో 2, కీలుకు రెండు పక్కలా మరో 2.. ఈ నాలుగూ కలిసి కీలుకు చక్కటి స్థిరత్వాన్ని ఇస్తుంటాయి. వీటికి ఉండే ప్రత్యేక గుణం- ఇవి సాగిపోవు. అలాగని అస్సలు సాగకుండా ఉండవు. కీలును ఒక పరిధి వరకూ అటూఇటూ వంగనిస్తాయి.

సాగటం.. తెగటం!

సాధారణంగా లిగమెంట్లు ఎన్నేళ్లైనా దఢంగానే ఉంటాయి. వీటికి ఎలాంటి జబ్బులూ రావు. కాకపోతే ఆటల్లోనో, ప్రమాదాల్లోనో.. మన మోకీలు మీద విపరీతమైన ఒత్తిడి పడి.. అసాధారమైన కదలికలు వచ్చినప్పుడు. ఇవి విపరీతంగా సాగిపోవచ్చు. ఇంకా ఒత్తిడి పడితే ఏకంగా తెగిపోవచ్చు. లేదూ, ఏదో ఒక వైపు నుంచి చిన్న ఎముక ముక్కతో సహా వూడిరావచ్చు. ఇవే పెద్ద సమస్యలు! ఇలాంటివి క్రీడాకారుల్లో ఎక్కువ. అలాగే బరువు ఎక్కువ ఉండే వారిలో, లేదా ఏద్కైనా ప్రమాదం జరిగినప్పుడు, నడుస్తుంటే ముందుకు తూగటం.. పడిపోవటం వంటి అసాధారణ కద లిక లు వచ్చినప్పుడు ఇ వి

క్రీడల్లోనో లేదా ఏదైనా ప్రమాదాల్లోనో.. మోకాలికి బలమైన దెబ్బ తగిలితే.. మోకీలులో ఉండే లిగమెంట్లు తెగిపోయే అవకాశాలు చాలా ఎక్కువ. ఇకసారి లిగమెంట్ తెగిందంటే ఇక పాట్లు తప్పవు. నడవాలంటే నొప్పి. కీలు స్థిరంగా ఉండదు. ఎప్పుడు బెసిగిపోయి పడిపోతామో భయం. ఒక రకంగా ఎముక విరిగినా దాన్నుంచి తేలికగానే బయట పడొచ్చేమోగానీ.. లిగమెంటు చినిగినా, తెగినా దాన్ని చక్కదిద్దుకోవటం అంత తేలిక కాదు. అది మళ్లీ అతుక్కుంటుందా? లేదా? సర్జరీతో సరవుతుందా? అసలు సరిచెయ్యాలా? వదిలేస్తే ఏమవుతుంది? ఇలా బోలెడన్ని సందేహాలు. అందుకే ఈ మోకీలు లిగమెంట్లకు సంబంధించిన సమగ్ర వివరాలను డాక్టర్ విజయకృష్ణారెడ్డి ప్రజాశక్తితో చర్చించిన విషయాలు ఆయన మాటల్లో.......





గాయపడే అవకాశాలు చాలా ఎక్కువ. వీటికి జరిగే నష్టం.. ఒత్తిడి తీవ్రత మీద ఆధారపడి ఉంటుంది.

లిగమెంట్ బెణకటం (స్ప్రెయిన్): కీలు మీద తీవ్రమైన ఒత్తిడి పడి.. లిగమెంట్‌లోని తంత్రుల్లో చాలా కొద్దిగా మాత్రమే తెగితే దీన్ని గ్రేడ్-1 స్ప్రెన్ అంటారు. దీనివల్ల లిగమెంట్ బలం పెద్దగా తగ్గదుగానీ.. కొద్దిగా నొప్పి, వాపు ఉంటుంది. కొన్నిసార్లు తీవ్రత ఎక్కువగా ఉండి ఇది బాగా సాగి లూజుగా తయారవ్వచ్చు (గ్రేడ్-2). మొత్తానికి ఇవి చిన్న తరహా గాయాలే.

లిగమెంట్ తెగిపోవటం (టేర్): లిగమెంట్ తట్టుకోలేనంతటి స్థాయిలో అసాధారణ కదలికలు, ఒత్తిడి ఎదురైతే లిగమెంట్ తెగిపోవచ్చు. దీనిలో ప్రధానంగా రెండు రకాలు.

1. లిగమెంట్ ఎముకను అతుక్కునే చోట తెగి.. ఎముక ముక్కతో సహా పెళ్లలా వూడిరావటం. దీన్నే 'అవల్షన్' అంటారు, దీన్ని సర్జరీ చేసి.. తిరిగి వెనక్కి తీసుకువెళ్లి దాని స్థానంలో ఉంచి, స్క్రూలతో బిగించేస్తే ఎముకా-ఎముకా తేలిగ్గా అతుక్కుపోతాయి, ఇది పూర్తిగా నయమైపోతుంది.

2. లిగమెంట్ మధ్యలో చిరిగినట్లుగా తెగిపోవటం. ఇలా తరచుగా తెగేది.. కీలు మధ్యలో ఉండే ఏసీఎల్. దీనితో ఎదురయ్యే పెద్ద సమస్యేమంటే - ఇది ఉండేదే ఒక అంగుళం. తెగిపోతే తిరిగి అతకటానికి, కుట్టటానికి ఆధారంగా కూడా ఏమీ ఉండదు. అందుకే ఏసీఎల్‌గానీ, పీసీఎల్‌గానీ తెగితే.. కచ్చితంగా మరో ప్రత్యామ్నాయం ఏద్కైనా తీసుకొచ్చి.. మరమ్మతు చెయ్యాల్సిందేగానీ వీటినే తిరిగి కుట్టటానికి ఆస్కారం ఉండదు. పక్కలనుండే కొల్లేటరల్స్ తెగితే వాటిని సర్జరీతో సరిచేస్తారు.

కొన్నికొన్ని ప్రత్యేక సందర్భాల్లో దెబ్బలు, గాయాల తీవ్రతను బట్టి రెండు, మూడు లిగమెంట్లు కూడా తెగిపోతాయి. ముఖ్యంగా ఫుట్‌బాల్ క్రీడాకారుల్లో ఏసీఎల్, ఎన్‌సీఎల్ రెండే కాదు.. కీలులో కింది వైపున ఉండే మినస్కస్ పొర కూడా దెబ్బతింటుంది.

తెగటం.. ఎవరిలో ఎక్కువ?

లిగమెంట్లు, ముఖ్యంగా ఏసీఎల్ తెగిపోవటమన్నది క్రీడాకారులు, డ్యాన్సర్లలోనే కాదు.. పిల్లల్లో కూడా ఎక్కువే. అలాగే టీనేజీ ఆడపిల్లల్లో ఎక్కువ. పడిపోవటం, మోకాలు బలంగా నేలనుగానీ మరేద్కైనా గట్టి తలాన్ని ఢీకొనటం, నడుస్తూనో మెట్లు దిగుతూనే కాలు బెసగటం.. ఇలా ఏ సందర్భంలోనైనా ఇవి తెగిపోవచ్చు.

లక్షణాలు.. వెంటనే కనబడకపోవచ్చు!

లిగమెంట్లు బెణికినా, తెగినా.. వెంటనే నొప్పి, వాపు, నడక కష్టం కావటం వంటి సాధారణ లక్షణాలు ఉండొచ్చు. ఇవి అన్నిసార్లూ అంత తీవ్రంగా ఉండాలనేం లేదు. ముఖ్యంగా ఏసీఎల్ తెగినా.. వెంటనే లేచి తిరుగుతారు. మెల్లగా వాపు వంటివన్నీ తగ్గిపోతాయి కూడా. కానీ ఒకటి, రెండు వారాల తర్వాత కొద్దిగా వాపు, నడిచేటప్పుడు పట్టు వదిలేసినట్టు.. కీలు తొలిగిపోయినట్లు అనిపించటం వంటి ఇబ్బందులు మొదలవుతాయి. ఎక్స్-రే తీసినా అంతా బాగున్నట్టే అనిపించొచ్చు. ఎందుకంటే సాధారణ ఎక్స్‌రేలో ఎముకలు మాత్రమే కనబడతాయి. లిగమెంట్‌ల పరిస్థితి తెలియదు. అందుకని డాక్టరు స్వయంగా కీలును, చుట్టుపక్కల కండరాలను రకరకాల కోణాల్లో తిప్పి, నొక్కి పరీక్షించి లిగమెంట్ తెగిందని అనుమానిస్తారు. అవసరాన్ని బట్టి.. కీలును కొద్దిగా ఎడంగా లాగిపట్టి స్ట్రెస్-ఎక్స్‌రే తీస్తే ఎముకలు రెండింటి మధ్యా దూరం ఎక్కువ కనబడుతుంటుంది. ఎక్కువ దూరం జరుగుతున్నాయంటే లిగమెంట్ తెగిందని అనుమానిస్తారు. ఎమ్మారై స్కానింగు చేస్తే.. తెగిన విషయం స్పష్టంగా తెలుస్తుంది. అరుదుగా ఇందులో కూడా స్పష్టత రాకపోతే.. కీలులోకి కెమేరా గొట్టం (ఆర్థ్రోస్కోపీ) పంపి.. ప్రత్యక్షంగా చూడటం ద్వారా నిర్ధారించాల్సి ఉంటుంది.

చికిత్స విధానం

ఓ మోస్తరు బెణుకు అయితే పెద్దపెద్ద చికిత్సల అవసరం ఉండదు. కొద్దిరోజులు ఐస్ కాపడం, ఎత్తు మీద పెట్టటం, నొప్పి తగ్గే మందులు, కొద్దిపాటి విశ్రాంతి, వాపు తగ్గిన తర్వాత వ్యాయామాలు చేస్తే చాలా వరకూ సర్దుకుంటుంది. పూర్తిగా తెగిపోతేనే సమస్య. కీలుకు పక్కవైపున ఉండే కొల్లేటరల్ లిగమెంట్లు తెగితే.. వాటికి సత్వరమే ఆపరేషన్ చేసి.. దగ్గరకు తెచ్చి అతుకుతూ కుట్లు వెయ్యటం అవసరం. ఆరువారాల విశ్రాంతితో ఇవి అతుక్కుపోతాయి. ఇక ఏసీఎల్‌గానీ, పీసీఎల్‌గానీ తెగితే.. అది మొత్తం అంగుళం కూడా ఉండదు, అదీ పీచుపీచుగా అయిపోతుంది. వాటిని దగ్గరకు తెచ్చి కుట్లు వేయటం కూడా కష్టం. అందుకని వీటి విషయంలో రకరకాల మార్గాలను అనుసరించాల్సి వస్తుంది.

తెగిన వెంటనే.. ఎటువంటి ప్రత్యేక చికిత్సా అవసరం ఉండదు. కొద్దివారాల పాటు విశ్రాంతి, నొప్పి తగ్గే మందులు, కీలుకు అవసరమైతే బ్రేసెస్‌తో సపోర్టు ఇస్తే సరిపోతుంది. ఈ దశలో కూడా కీలు కదల్చటం ముఖ్యం. లేకపోతే బిగిసిపోతుంది. ఇలా ఓ 40 రోజుల పాటు కొద్దిపాటి కదలికలు, విశ్రాంతి ఇస్తే నొప్పి, వాపు తగ్గుతాయి. ఈ స్థితిలో కీలు కదలికలను, రోగి జీవనశైలిని బట్టి చికిత్స ఏమిటన్నది నిర్ధారించాల్సి ఉంటుంది. క్రీడాకారుల వంటివారు కానప్పుడు సర్జరీ తొలి ప్రాధాన్యం కాదు. ఒకప్పుడు అంతగా శారీరక శ్రమ చెయ్యని, పెద్దవయసు వారికి సర్జరీ చేసి.. లిగమెంట్లను రిపేరు చెయ్యనవసరం లేదని భావించేవారుగానీ.. వీటిని సరిచెయ్యకపోతే కీలు అస్థిరంగా తయారవుతుంది. కొంతకాలం పాటు అలాగే ఉంటే అటూఇటూ కదిలిపోతూ త్వరగా కీలు అరిగిపోతోందని గుర్తించారు. అందుకని అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని వ్కైద్యులు లిగమెంట్లను మరమ్మతు చెయ్యటానికే ప్రయత్నిస్తారు. మరీ పెద్ద వయసు వారికి.. అది కుదరని పక్షంలో ఫిజియో థెరపీ చేస్తూ.. మోకీలు మీద భారాన్ని తగ్గించేలా మోకాలు వెనకాల ఉండే హ్యామ్‌స్ట్రింగ్ కండరాలను బలపరచటం వంటివి సిఫార్సు చేస్తారు. ఏసీఎల్ చేసే పనిని కొంతవరకూ హ్యామ్‌స్ట్రింగ్స్ తీసుకుంటాయి కాబట్టి దానివల్ల కీలు బెసగకుండా ఉంటుంది. క్రీడాకారులు, యువతీయువకుల వంటివారికి మాత్రం వీటిని మరమ్మతు చెయ్యక తప్పదు.

లిగమెంట్ తెగిపోయినప్పుడు మరీ వద్ధులకు కాకపోయినా.. క్రీడాకారులు, యువతీయువకుల వంటివారికి మాత్రం వాటిని మరమ్మతు చెయ్యటం మేలు.

సర్జరీ ఇలా....

ఏసీఎల్‌గానీ, పీసీఎల్‌గానీ మధ్యలో తెగిపోతే అవి తిరిగి అతుక్కోవటం కష్టం. దానికి ఉన్న ఒకటే మార్గం.. దీనికి ప్రత్యామ్నాయం కల్పించటం! ఇందుకోసం ఒకప్పుడు కత్రిమంగా తయారు చేసిన లిగమెంట్లను ప్రయత్నించారుగానీ అవి దీర్ఘకాలం మన్నటం లేదని తేలింది. కాబట్టి ఒంట్లోనే వేరే చోటి నుంచి లిగమెంట్‌లా దఢంగా ఉండే భాగాన్ని తీసుకువచ్చి అతకొచ్చు (ఆటోగ్రాఫ్ట్). లేదంటే ఇతరుల నుంచి సేకరించినది తెచ్చి పెట్టచ్చు (ఆలోగ్రాఫ్ట్).

శరీరంలోనే ఇతర భాగం నుంచి సేకరించేందుకు ప్రధానంగా రెండు మార్గాలున్నాయి. 1. మోచిప్పకు అతుక్కుని ఉండే 'పటెల్లార్ టెండన్' నుంచి కొంత భాగం కత్తిరించి తీసుకొచ్చి వెయ్యచ్చు. 2. మోకాలు వెనకాల దఢంగా ఉండే హ్యామ్‌స్ట్రింగ్ కండరం ముక్కను తీసుకొచ్చి అతకొచ్చు. ఇందుకోసం ఒకప్పుడు మోకాలిని పూర్తిగా తెరిచి సర్జరీ చెయ్యాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఆర్థ్రోస్కోపీ విధానంలో కేవలం చిన్న రంధ్రాలు ద్వారానే పూర్తి చేస్తున్నారు.

సర్జరీ విధానం : మరమ్మతు తర్వాత సుమారు 40 రోజుల్లో కొత్తగా అతికిన లిగమెంట్‌లు అతుక్కుంటాయి. ఈలోపు జాగ్రత్తగా వ్యాయామాలు చేస్తూ వాటిని కుదురుకోనివ్వాలి. ఇవి దీర్ఘకాలం మన్నుతున్నాయని అధ్యయనాల్లో గుర్తించారు. సర్జరీ తర్వాత కనీసం ఆర్నెల్ల పాటు వ్యాయామాల వంటివి చెయ్యాలి. దీంతో అవి పూర్తి సామర్థ్యాన్ని సంతరించుకుంటాయి.

'వేదవతిని' మరిచారా..

నాలుగేళ్లయినా అడుగుపడని వైనం
వేదవతితోనే పశ్చిమప్రాంతం సస్యశామలం

కరువుకు మారుపేరైన ఆలూరు, ఆదోని ప్రాంతాలను సస్యశామలం చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన వాగ్ధానం ఆటకెక్కింది. ఎన్నికలకు ముందు, ఎన్నికలయ్యాక ముఖ్యమంత్రి హోదాలోనూ గూళ్యం వద్ద వేదవతిపై రెండు ఎత్తిపోతల పథకాలను చేపట్టి ఈ ప్రాంతంలో 80 వేల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందిస్తామని హామీనిచ్చారు. 2014 ఆగస్టు 15వ తేదిన స్వాతంత్ర్య దినోత్సవం సాక్షిగా చంద్రబాబునాయుడు చేసిన వాగ్ధానం సాకారమవుతుందని ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఆశలను పెంచుకున్నారు. కానీ ఆశలు అడియాశలుగానే మారుతున్నాయి. నాలుగేళ్లయినా ఒక్క అడుగు ముందుకు పడడం లేదు. ముఖ్యమంత్రి హామీలకే పరిమితం కావడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


హొళగుంద వద్ద పొంగి ప్రవహిస్తున్న వేదవతి నది(ఫైల్)

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

వేదవతి వద్ద ఎత్తిపోతల పథకాలకు ముఖ్యమంత్రి స్వయంగా హామినివ్వడంతో అధికారులు దాదాపుగా రూ.554 కోట్ల అంచనాతో గూళ్యం వద్ద ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని తోడి ములగవల్లి వద్ద 4.25 టిఎంసిలు, హాలహర్వి వద్ద మరో 4 టిఎంసిల సామర్థ్యంతో రెండు రిజర్వాయర్లను నిర్మించేలా యుద్ధప్రాతిపదికన ప్రభుత్వానికి నివేదించారు. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం ముందు పెట్టి దాదాపుగా నాలుగేళ్లు కావస్తున్నా కనీసంగా పరిగణలోకి తీసుకోకపోవడం పట్ల ఈ ప్రాంత రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేదవతి ఎత్తిపోతల పథకం చేపట్టడం ద్వారా హాలహర్వి, హొళగుంద, ఆస్పరి మండలాల్లో 10.74 లక్షల మందికి తాగునీరు, 80 వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. వేదవతి నదిలో నీరు కూడా సమృద్ధిగా అందుబాటులో ఉంది. కృష్ణా బేసిన్‌లో వుండే ఈ వేదవతి నదిలో 87.8 టిఎంసిల నీరు అందుబాటులో వుందని కర్నాటక, గోదావరి కమిషన్, 56.4 టిఎంసిలు నీటి లభ్యత ఉందని కృష్ణా, గోదావరి కమిషన్‌లు అంచనా వేశాయి.


వర్షాభావంతో ఎండిపోయిన వేరుశనగ పంట(ఫైల్)

గోదావరి ట్రిబ్యునల్ ఏకంగా 50 టిఎంసిలు నీరు వేదవతినదిలో లభ్యత వుందని చెప్పింది. ఇంత నీటి లభ్యత వున్నా ప్రస్తుతం ఈ నది ద్వారా కేవలం అనంతపురం జిల్లాలో 3.9 టిఎంసిల నీటిని మాత్రమే వినియోగించుకుంటున్న పరిస్థితి ఉంది. మొత్తం ఈ నదిలో ఎపి వాటా 12.47 టిఎంసిలుగా బచావత్ అవార్డ్ ప్రకటించింది. ఈ లెక్కన అనంతపురం జిల్లాలో 3.9 టిఎంసిలు పోనూ ఇంకా 8.75 టిఎంసిలు నీరు వృధాగా దిగువకు పోతుంది. ఈ నీటిని సద్వినియోగం చేసుకునేలా రెండు మినీ రిజర్వాయర్లను కట్టి వాటిలోకి నీటిని ఎత్తిపోస్తే ఆలూరు, ఆదోని ప్రాంతం సస్యశామలమవుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాకముందు యుద్ధప్రాతిపదికన వేదవతిని నిర్మించి ఈ ప్రాంతాన్ని సస్యశామలం చేస్తానని వాగ్దానం చేసి ఇప్పుడు అధికారంలోకి రాగానే అంతరాష్ట్ర సమస్య పేరుతో పక్కదారి పట్టిస్తున్నారు. వేదవతి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో ఇప్పటికే పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి. అఖిల భారత రైతు సంఘం నాయకులు సారంపల్లి మల్లారెడ్డి గూళ్యానికి వెళ్లి వేదవతిని నిర్మించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి అక్కడి నుంచి కర్నూలు కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టడంతో వేదవతిపై ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలనే దానిని రాజకీయ అజెండాగా మారింది. ఎన్నికలకముందు వాగ్దానం, సిఎం అయ్యాక కర్నూలులో స్వాతంత్ర్య దినోత్సవం రోజు మరొక హామీ, ఆలూరులో పర్యటించిన రెండు సందర్భాల్లోనూ వేదవతిని చేపడుతానని ఇలా హామీలపై హామీలిచ్చారు. కానీ నేటికీ కార్యరూపం దాల్చకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కార్యాచరణకు పూనుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



పశ్చిమ ప్రాంతానికి శాశ్వత పరిష్కారం
టి.రమేష్ కుమార్, ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి



వేదవతిపై ఎత్తిపోతల పథకాలను చేపడితే పశ్చిమ ప్రాంతంలో నెలకొన్న కరువుకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. ఆలూరు ప్రాంతం నిత్యం కరువు కాటాకాలకు గురవుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటనలకే పరిమితం కాకుండా ఈఏడాదైనా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలి.


తాగునీటి ప్రజలు పడుతున్న ఇబ్బందులు(ఫైల్)

వేదవతిపై ఎత్తిపోతల పథకాలు చేపట్టాలి
హనుమంతు, సిపిఎం నాయకులు



నిత్యం కరువు కాటకాలకు గురయ్యే అలూరు ప్రాంతాన్ని ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయి. నీళ్ల అందుబాటులో ఉన్నా సద్వినియోగం చేసుకోవడంలో విఫలమవుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టాక అనేక సార్లు హామీనిచ్చారు కానీ దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వెంటనే ఎత్తిపోతల పథకాలను చేపట్టేందుకు సిద్ధం కావాలి.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీకి వినతి

బేతంచర్ల : ఆశా వర్కర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం, బీమా సౌకర్యం కల్పించాలని సిఐటియు మండల కార్యదర్శి వేణుగోపాల్, ఆశా వర్కర్ల డివిజన్ కన్వీనర్ ఆర్ వెంకటలక్ష్మీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శమంతకమణి, నోడల్ అధికారి వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. గురువారం హెచ్.కొట్టాల గ్రామంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ శమంతకమణి హాజరయ్యారు. అనంతరం ఆశా వర్కర్ల మండల నాయకురాలు రమణమ్మ ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన ఎమ్మెల్సీ పత్రాన్ని అందజేశారు. వర్కర్లు సుజాతమ్మ, శ్రీదేవి, రమణమ్మ, ఆదిలక్ష్మీ, ఆయ్యమ్మ, ఆంజనమ్మ పాల్గొన్నారు.

9న పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ధర్నా

బనగానపల్లె : పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఈ నెల 9వ తేదీన జెఏసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు జెఏసి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, కన్వీనర్ నల్లగట్ల వెంకటేశ్వరు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అవుకు, బనగానపల్లె మండలాల ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సిపిఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జెఏసి ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం ధర్నా నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు.ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

మౌజన్‌ను హత్య చేసిన వారిని శిక్షించాలి

బనగానపల్లె : మౌజన్ మహ్మద్ ఫరూక్‌ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎంఐఎం పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఎస్ఎండి ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని పెట్రోల్ బంకు కూడలిలో మౌజాన్ హత్యకు నిరసనగా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రిలోని మసీదులో మౌజన్ మహమ్మద్ ఫరూక్‌ను అతికిరాతకంగా హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ముస్లిములపై దాడులు చేస్తున్నా పట్టించుకోకపోవడంతో దాడులు పునరావృత్తం అవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని దాడులను అరికట్టాలన్నారు. నాయకులు వలి, మున్నా, గయాజ్, జమాల్, మోయిన్ పాల్గొన్నారు.

వృషభ రాజముల పోటీలు ప్రారంభం


పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బిసి

సంజామల : మండలంలోని ఆల్వకొండ గ్రామంలో దస్తగిరిస్వామి ఉరుసు సందర్భంగా వృషభ రాజముల పోటీలను ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ పోటీల్లో 17 జతలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృషభ రాజముల పందెములు రైతులకు ఎంతో ఉత్సాహన్ని, ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు. ప్రతి ఒక్క రైతు వృషభరాజముల పోటీలను తిలకించాలని కోరారు. మొదటి బహుమతి ఆల్వకొండ గ్రామానికి చెందిన విజయశేఖర్‌రెడ్డి రూ.25 వేలు కైవసం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండల టిడిపి నాయకులు మంచాల మద్దిలేటిరెడ్డి, ఆల్వకొండ విష్ణుశేఖర్‌రెడ్డి, ఆకుమల్ల గోవిందరెడ్డి, తిమ్మయ్య, కానాల కేశవరెడ్డి, ఆల్వకొండ గ్రామపెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

బనగానపల్లె : స్థానిక యనకండ్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఆటల, పోటీలు గురువారం నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక, వక్తృత్వ పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సత్యప్రకాష్ బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు విజయ, శ్రీదేవి, విద్యా వాలంటీర్ లక్ష్మీ పాల్గొన్నారు.

నందవరం పాఠశాలలో : నందవరం ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆటలు, సాంస్కృతిక, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి బహుమ తులు ప్రదానం చేశారు. అనంతరం ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఉపాధ్యాయులు నరసింహులు, కాశీరెడ్డి, నారాయణ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

సూర్యచంద్రులకు స్మృతివనం

ప్రజాశక్తి కోవెలకుంట్ల

రేనాటి సూర్య చంద్రులైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డి జ్ఞాపకార్థంగా స్మృతివనం కుందూనది బ్రిడ్జి సమీపంలో ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం విగ్రహాలు ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే బిసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చరిత్ర కారులైన విప్లవవీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, దానకర్ణుడు బుడ్డా వెంగళరెడ్డి రేనాటి సూర్య చంద్రులుగా పిలువబడుతున్నారని పేర్కొన్నారు. చాలామంది దాతలు కలిసి వారి విగ్రహాలను తెప్పించి కోవెలకుంట్ల పట్టణంలో ఉంచారని చెప్పారు. చాలా రోజుల నుండి స్థలం కోసం అన్వేషణ చేశామన్నారు. సుప్రీంకోర్టులో ఉన్న ఆర్డర్ ప్రకారం ఎక్కడ ప్రభుత్వ భూములు లేవని అడ్డంకుతో ఆలస్యమైందన్నారు. విగ్రహాల ఏర్పాటుకు స్థలం ఇవ్వడానికి భీమునిపాడు గ్రామానికి చెందిన గోటూరు మునిరెడ్డి 20సెంట్ల స్థలాన్ని ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా స్థల దాతకు నియోజకవర్గం తరుపున అభినందనలు తెలిపారు. స్మృతివనం ఏర్పాటుకు రూ.30 లక్షలు స్పాన్సర్ చేస్తూ సొంత కంపెనీలైన జెఆర్‌సి, కెసివిఆర్‌లతో సంయుక్తంగా కలిసి


పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి

ఫిబ్రవరి 22లోపల పూర్తి చేస్తామన్నారు. కమిటీగా ఏర్పడి రెండు కుటుంబ వారసులను సంప్రదించి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పేర రామసుబ్బారెడ్డి, కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, కామిని వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడారు. ఆర్ & బి డిఇ సుధాకర్, సిఐ శ్రీనివాసులురెడ్డి, గడ్డం బ్రదర్స్ రామక్రిష్ణారెడ్డి, నాగేశ్వరరెడ్డి, రూపనగుడి కె ప్రభాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కరిమద్దెల మురళి, ఎస్‌సి సెల్ జిల్లా ఉపాధ్యాక్షులు పూత రామచంద్రరావు, భక్తవత్సళ్‌రెడ్డి, ఎస్టీ సెల్ నాయకులు పెనుకొండ రాజశేఖర్, సప్తగిరి నాగేశ్వరరెడ్డి, పరందామయ్య, రెడ్డిడాబా మోహన్‌రెడ్డి, ఎవి మధుసూధన్‌రెడ్డి, గుండయ్య, నాగేంద్ర, మాలిక్‌భాష, కొళాయి భాష, వార్డు మెంబర్ నాగరాజు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - బనగానపల్లె రూరల్

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గురువారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. పద్మసారతి చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాంతిరామ్ మెడికల్ కళాశాల, జనరల్ ఆస్పత్రి వైద్యులు అశోక్, రవివర్మ, దాసు ఆధ్వర్యంలో 750 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్లు లేకపోతే జీవితం దుర్భరంగా మారుతుందన్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గురుస్వామి, క్యాంపు ఆర్గనైజర్ సురేంద్ర, హుసేన్ బాష పాల్గొన్నారు.

బ్రెయిలీ అంధులకు స్ఫూర్తి

బనగానపల్లె అర్బన్ : పట్టణంలోని భవితా భవనంలో లూయీ బ్రెయిలీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం భవితా భవనంలో ఐఇఆర్‌టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వికలాంగుల విద్యార్థులు లూయీ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. ఆయన మాట్లాడుతూ బ్రెయిలీ లిపితో ఎంతోమంది అందులు విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరారన్నారు. సిఆర్‌పిలు సుధాకర్‌రావు, మధు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాలాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బిసి

- పింఛన్ల కోతపై అధికారుల నిలదీత

- జన్మభూమిలో సమస్యల వెల్లువ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిసి జనర్ధాన్‌రెడ్డి

అవుకు : గ్రామాలాభివృద్ధే టిడిపి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బిసి.జనార్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మంగంపేటలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి పరచి పేదరికంలేని సామాజాన్ని నిర్మించేందుకు సిఎం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. జన్మభూమి ద్వారా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ సమస్యలను తెలియ జేయాలన్నారు. నిరంతరం అభివృద్ధి వైపు మేము పయనిస్తుంటే వైసిపి నాయకులు అడ్డుకోవడమే కాకుండా అపద్దాలను ప్రచారం చేస్తున్నారన్నారు. మంగంపేట గ్రామానికి క్రిష్ణగిరి నుంచి మంగంపేట, మంగంపేట తండా, కాశీరెడ్డి నాయనా ఆశ్రమం వరకు రూ.13 కోట్లు మంజూరు చేయిస్తే వైసిపి నాయకులు కోర్టులో వేసి టెండర్లను అడ్డుకున్నారన్నారు. 263 మంది రైతులకు రూ.44 లక్షల 60వేలు రుణమాఫీ జరిగిందన్నారు. మంగంపేటకు రూ.కోటితో సీసీ రోడ్డును నిర్మిస్తున్నామని, మంగంపేట తాండాకు రూ.40లక్షలతో సీసీ రోడ్డును నిర్మిస్తున్నామని చెప్పారు. 1150 మంది జనాభా కలిగిన గ్రామానికి రూ.27 లక్షల 50వేలతో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మించామన్నారు.మంగంపేట తండాలో 600 జనాభా కలిగిన రూ.27లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మిస్తున్నామని మాది మాటల ప్రభుత్వం కాదనీ చేతల ప్రభుత్వమన్నారు. అనంతరం చంద్రన్న బీమా పత్రాలను, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సీమంతాలను నిర్వహించారు. నోడల్ అధికారి విశ్వనాథరెడ్డి, ఎంపిడిఒ వెంకటేశ్వరరెడ్డి, వ్యవసాయాధికారి శ్రీకృష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ పద్మజ, ఇఒపిఆర్‌డి రంగనాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కరిముల్లా, ఎపిఒ సూర్యప్రకాష్; ఎపిఎం జ్యోతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగసుంకమ్మ, గ్రామ నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

బనగానపల్లె అర్బన్ : టిడిపి పాలనలోనే గ్రామాలాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పాతపాడు గ్రామంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో రూ.43 లక్షలతో వేసిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే బిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాతపాడులో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు పేర్కొన్నారు. రూ.43 లక్షలతో సీసీ రోడ్లు వేస్తామని, మరో రూ.50లక్షలు సీసీ రోడ్లకు మంజూరు చేస్తామన్నారు. రైతుల కష్టాలు తీర్చేందుకు జుర్రేరు ప్రాజెక్టుకు ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఉపాధి పనులు చేసిన బిల్లులు రాలేదని ప్రజలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ కోడి నాగరాజు యాదవ్, ఎంపిడిఒ వెంకటరెడ్డి, తహాశీల్దార్ నూకరాజు, మండల ఇంజినీర్ నాగ శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సాయిక్రిష్ణ, హౌసింగ్ ఎఇ రామసుబ్బన్న, ఎంపిటిసి మెంబర్ గంధం హుస్సేని, నాయకులు బెడదల మహేశ్వరరెడ్డి, శంకేశ్వరరెడ్డి, సాదుకొట్టం శ్రీనివాసరెడ్డి, జోలాపురం తిరుమలయ్య, నాగేశ్వరరావు, షేకన్న, కుమ్మరి యాగంటి, వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.


సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బిసి

బనగానపల్లె : మండలంలోని మీరాపురం గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పింఛన్లలో కోత విధించారని గ్రామస్తులు అధికారులను గురువారం నిలదీసారు. మీరాపురం గ్రామానికి వచ్చిన అధికారులను గ్రామస్తులు అర్హులైన పేదలకు పింఛన్లు ఇవ్వకుండా, అనర్హులకు మంజూరు చేశారని వికలాంగుల సంఘం నాయకులు బత్తుల రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వికలాంగులు, వితంతువులు, వృద్ధులు జన్మభూమిని జరుగకుండా అడ్డుకున్నారు. రైతులు తమకు రుణమాఫీ పడలేదని, పంట నష్టపరిహారంలో అన్యాయం జరిగిందని అధికారులను నిలదీసారు. మండల ప్రత్యేక అధికారి సోమశేఖర్‌రెడ్డి, ఎంపిడిఒ వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ నూకరాజు, మండల ఇంజినీర్ నాగశ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సాయిక్రిష్ణ, హౌసింగ్ ఎఇ రామసుబ్బన్న, ఎంఇఒ స్వరూప, విద్యుత్ ఎఇ నాగరాజు, సిడిపిఒ భవాని, ఎన్‌ఆర్‌జిఇఎస్ ఎపిఒ ప్రతాప్, వెలుగు ఎపిఎం నాగరాజు, ఎఒ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బేతంచర్ల : పేద ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని అనంతపురం ఎమ్మెల్సీ శమంతకమణి కోరారు. గురువారం హెచ్.కొట్టాల గ్రామంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ శమంతకమణి హాజరైయ్యారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ, జడ్‌పిటిసి పద్మావతమ్మ, మండల కన్వీనర్ అశోక్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు. అనంతరం 18 మంది విద్యార్థులు ఒక్కొక్కరికి రూ,1200 చొప్పున ఉపకార వేతనాలు, చంద్రన్న బీమా పత్రాలను, గర్భిణులకు సీమంతం, రైతు రథం కింద ట్రాక్టర్‌ను ఆవిష్కరించారు. ఎంపిటిసి రామచంద్రారెడ్డి, సర్పంచి లక్ష్మీదేవి, రఘుకులోత్తమరావు, ప్రభుత్వ వైద్యాధికారి సుధాజయంతి,


అధికారులతో వాగ్వివాదం చేస్తున్న ప్రజలు

డిప్యూటీ తహశీల్దార్ దేవసహాయం, వలసల రామక్రిష్ణ, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

ప్యాపిలి : ప్రజా సంక్షేమమే టిడిపి లక్ష్యమని జిల్లా గొర్రెల సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు యాదవ్, జన్మభూమి కమిటీ సభ్యులు మాజీ ఎంపిపి శ్రీనివాసులు అన్నారు. ఊటకొండలో ఇఒఆర్‌డి ఐజయ్య, జలదుర్గంలో సూపరిండెంటెంట్ కొండయ్య, మాధవరంలో స్పెషల్ ఆఫీసర్ ఉమామహేశ్వరమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. విఆర్ఒ మల్లారెడ్డి, వ్యవసాయాధికారి అల్లిపీర పాల్గొన్నారు. జలదుర్గంలో ఆర్ఇ నాగరాజు, ఊటకొండ సర్పంచి లక్ష్మీదేవి, మాధవరంలో నాగరాజు, స్వామి, సర్పంచి రాజశేఖర్‌రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల : ప్రజల సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన్నట్లు మండల నోడల్ అధికారి పుల్లయ్య అన్నారు. అంకిరెడ్డిపల్లె, చింతలాయపల్లె గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. చింతలాయపల్లెలో ఎంపిడిఒ శోభరాణి, టిడిపి నాయకులు జయలక్ష్మీరెడ్డి, నంద్యాల ప్రసాద్, అంబటి చంద్రమోహన్‌రెడ్డి, గుర్రెడ్డి పాల్గొన్నారు. అంకిరెడ్డిపల్లెలో తహాశీల్దార్ ఆంజనేయులు, నోడల్ అధికారి పుల్లయ్య, టిడిపి జిల్లా కార్యదర్శి నంద్యాల రామేశ్వరరెడ్డి, ఎంపిటిసి మెంబర్ పల్లె చెన్నమ్మ పాల్గొన్నారు. డిప్యూటీ తహాశీల్దార్ పక్కీర్ అహమ్మద్, ఇఓఆర్‌డి విజయరాజు, వ్యవసాయాధికారి సురేష్‌రెడ్డి, పశువైద్యాధికారి రాఘవేంద్ర, ఆర్ఐ శివరామరాజు పాల్గొన్నారు.

డోన్ : పార్టీలకు అతీతంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా టిడిపి పని చేస్తుందని ఎమ్మెల్సీ శమంతకమణి తెలిపారు. పట్టణంలోని పలు వార్డుల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై, మాట్లాడారు.కొచ్చెర్వు గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ఎంపిడిఒ క్యాథరీన్, తహాశీల్దార్ మునిక్రిష్ణయ్య పాల్గొన్నారు. అనంతరం పింఛన్లు, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్ పర్సన్ గాయత్రిదేవి, కమిషనర్ రమేష్‌బాబు, ఇఒఆర్‌డి మణిమంజరి, కొచ్చెర్వు సర్పంచి భారతి లక్ష్మీదేవి పాల్గొన్నారు.


బేతంచెర్లలో రైతు రథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు

సమస్యలను పరిష్కరించుకునేందుకే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆత్మకూరు నగర పంచాయతీ పరిధిలోని 5వ వార్డులో ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. ఆత్మకూరు నగర పంచాయతీలో ప్రతి కాలనీకి సిసి రోడ్లు, డ్రెయినేజీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో రూ.100 కోట్లతో శాశ్వత తాగునీటి పథకాన్ని చేపడుతున్నామని, ప్రతి ఇంటికీ తాగునీటి వసతి కల్పిస్తామని చెప్పారు. ఈ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, పింఛన్ అర్హత పత్రాలను అందజేశారు. నగర పంచాయతీ ఛైర్మన్ శివపురం నూర్‌మహ్మద్, కమిషనర్ రమేష్‌బాబు, డిటిఒ లోకేష్, సిడిపిఒ లావణ్య, కౌన్సిలర్ నబీరసూల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న మాండ్ర, జడ్‌పిటిసి

పాములపాడు : మండలంలోని ఇస్కాల, ఎర్రగూడూరు గ్రామంలో సర్పంచులు రంగన్న, జ్యోతి అధ్యక్షతన జన్మభూమి సాగింది. ఇస్కాల గ్రామంలో నందికొట్కూరు ఎమ్మెల్యే వై.ఐజయ్య, ఎర్రగూడూరు గ్రామంలో టిడిపి ఇన్‌ఛార్జి మాండ్ర శివానందరెడ్డి, జడ్‌పిటిసి దుష్యంత్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఇస్కాల గ్రామంలో పక్కాగృహాలు, ఉపాధి బిల్లుల వేతనాలు, రైతులు అడవి పందుల సమస్యపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... అర్హులకు పింఛన్, పక్కాగృహాలు, సంక్షేమ ఫలాలు అందించాలని అధికారులను కోరారు. ఎర్రగూడూరు గ్రామంలో అనర్హులకు పింఛన్లు ఇస్తున్నారని ఓ మహిళ శివానందరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన... పింఛన్లు అర్హులందరికీ అందిస్తామ న్నారు. అనంతరం విద్యార్థుల ఉపకార వేతనాలు, కొత్త రేషన్‌కార్డు లు, రైతురథాలు అందజేశారు. ఎంపిటిసిలు రంగన్న, మంగమ్మబాయి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ గుండం రమణా రెడ్డి, వేంపెంట సింగిల్‌విండో ఉపాధ్యక్షులు శివశంకర్‌స్వా మి, నాయకులు తిమ్మారెడ్డి, హరినాథ్‌రెడ్డి, విజయసింహా రెడ్డి, బి.వెంకటేశ్వరరావు, బాలీశ్వరరెడ్డి పాల్గొన్నారు.



నందికొట్కూరులో మాట్లాడుతున్న మాండ్ర

నందికొట్కూరు : ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి మాండ్ర శివానందరెడ్డి, కమిషనర్ కెఎల్‌ఎన్.రెడ్డి తెలిపారు. పట్టణంలోని హాజీనగర్, విద్యానగర్, సంతగేటు పాఠశాల ఆవరణలో, శాతనకోట గ్రామంలో జన్మభూమి నిర్వహించారు. మాండ్ర శివానంద రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు సమస్యల పరిష్కారానికి అర్జీలు అందజేయాలని తెలిపారు. నందికొట్కూరు పట్టణంలో శాశ్వత తాగునీటి సమస్యకు పరిష్కారం, డ్రెయినేజీ వ్యవస్థ, రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ కెఎల్‌ఎన్.రెడ్డి, డిఇ నాగభూషణ్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ గుండం రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సుబ్బమ్మ, వైస్ ఛైర్మన్ అబ్దుల్ మునాఫ్, కౌన్సిలర్ ముర్తుజావలీ పాల్గొన్నారు.



జూపాడుబంగ్లాలో అధికారులను నిలదీస్తున్న మహిళ

జన్మభూమిలో రభస

జూపాడుబంగ్లా : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 5వ విడత జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని తర్తూరు గ్రామంలో నిర్వహించిన జన్మభూమిలో పలు సమస్యలపై ప్రజలు అధికారులను నిలదీశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో గుంతల్లో మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు వద్ధి చెంది రోగాల బారిన పడుతున్నామని స్థానిక మహిళలు రంగమ్మ, తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు స్థలం లేదని కొందరు, ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో మరుగుదొడ్డి నిర్మాణం సాధ్యం కాదని మరికొందరు అధికారుల దష్టికి తీసుకెళ్లారు. ఇంకొందరు తమకు పింఛన్లు మంజూరు కాలేదని, రేషన్ కార్డులు లేవని అధికారులకు అర్జీలు అందజేశారు. నోడల్ అధికారి వెంకట్రామయ్య మాట్లాడుతూ... గ్రామంలో పారిశుధ్య సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని, సర్పంచిని ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని హామీఇచ్చారు. అనంతరం డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. ఏపీడీ లక్ష్మన్న, ఎంపిడిఒ సుబ్బారెడ్డి, తహశీల్దార్ జాకీర్‌హుస్సేన్, జడ్‌పిటిసి రంగారెడ్డి, సర్పంచి రామలక్ష్మమ్మ, ఎంఇఒ శ్రీనివాసులు, ఎఒ రంగారెడ్డి, ఎపిఎం కరుణాకర్, హౌసింగ్ ఎఇ శ్రీనాథ్, విద్యుత్ ఎఇ భగవాన్ దాస్ పాల్గొన్నారు.



రైతులకు స్ప్రేయర్లను పంపిణీ చేస్తున్న డిఐజి గోపాలరావు

బండిఆత్మకూరు : రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం అనేక పథకాలను చేపట్టిందని గుంటూరు డిఐజి గోపాలరావు తెలిపారు. బోధనం సర్పంచి మల్లేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగిన జన్మభూమికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రీయ ఎరువులు వాడి అధిక దిగుబడులు సాధించాలన్నారు. రసాయనిక ఎరువులు, పురుగు మందులు అధికంగా వాడితే భూసారం తగ్గి దిగుబడులు తగ్గుతాయన్నారు. ఆహారం కూడా విషతుల్యం కాకుండా ఉండేందుకు సంప్రదాయ ఎరువులైన పశువుల ఎరువు, ఆకు, పచ్చిరొట్టె ఎరువులు వాడాలని సూచించారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకొని పరిశుభ్రంగా ఉండాలని కోరారు. పింఛన్లు, రైతులకు కావాల్సిన ఉప పరికరాలు, వ్యవసాయానికి అవసరమైన ట్రాక్టర్లు ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. రైతులు పంటలపై బీమా చేసుకోవాలని, చంద్రన్న బీమా చేసుకున్న ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. ఎంపిడిఒ సుబ్బమ్మ, తహశీల్దార్ సుధాకర్, ఎడిఎ నర్సిరెడ్డి, వ్యవసాయాధికారి నాగేశ్వరరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సుబ్రమణ్యం, పిఆర్ ఎఇ వెంకటరెడ్డి, హౌసింగ్ ఎఇ వాసుదేవుడు, విద్యుత్ ఎఇ జ్ఞాన సూర్యుడు, వెలుగు ఎసి సుబ్బరాయుడు, పంచాయతీ కార్యదర్శి మోదిన్, విఆర్‌ఒ శివలింగం పాల్గొన్నారు.

కొత్తపల్లి : మండలంలోని పెద్ద గుమ్మడాపురం, శివపురం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. శివపురం గ్రామంలో టిడిపి ఇన్‌ఛార్జి మాండ్ర పాల్గొన్నారు. ముందుగా మండలంలోని పలు శాఖలాధికారులు తమ శాఖ పరిధిలో ఉన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం మాండ్ర మాట్లాడారు. గ్రామాల్లోని రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటూ రైతులకు పెద్దపీఠ వేసిన ఘనత టిడిపి ప్రభుత్వానికే సాధ్యమన్నారు.

ఎత్తిపోతలకు కొత్త డిసిలు ఏర్పాటు చేయాలి

కొత్తపల్లి మండలంలో ఉన్న ఎత్తిపోతల పథకాలకు కొత్త డిసిలను ఏర్పాటు చేయాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి వర్గసభ్యులు ఎన్.స్వాములు, ఎస్.దాసు, దాసు కోరారు. మండలంలోని పెద్ద గుమ్మడాపురంలో నిర్వహించిన జన్మభూమిలో పాల్గొన్న అధికారులకు సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేవారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో రెండు ఎత్తిపోతల పథకాలున్నప్పటికీ రైతుల పంట పొలాలకు పూర్తిస్థాయిలో సాగునీరు లేదన్నారు. ఎత్తిపోతల పథకాల ద్వారా మండలంలో ఉన్న చెరువులను నింపితే రైతుల పంట పొలాలకు నీరు సస్యశ్యామలం అందుతుందన్నారు. గ్రామాల్లో ఉండే దళిత కాలనీల్లో సిసి రోడ్లు లేక చాలామంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రత్యేకాధికారి సుబ్బారావు, ఎంపిడిఒ కమలాకర్, తహశీల్దార్ రామకృష్ణ, ఎంఇఒ శ్రీరాములు, ఎపిఒ ఉషారాణి, ఎపిఎం ఉమామహేశ్వరి, జడ్‌పిటిసి పురుషోత్తంరెడ్డి, గుమ్మడాపురం ఉప సర్పంచి స్వాములు, శివపురం సర్పంచి సంతోషమ్మ, తెలుగు యువత మండలాధ్యక్షులు అమర్‌నాథ్ యాదవ్, టిడిపి నాయకులు లింగస్వామిగౌడు, మహేష్ నాయుడు, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, మధుసూదన్‌రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రమశిక్షణ పాటించాలి

ప్రజాశక్తి-నందికొట్కూరు

విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ పాటించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సిఐ వెంకటరమణ, ఎస్ఐ లక్ష్మీనారాయణ సూచించారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు దేశాభివృద్ధికి మూలస్తంభాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు చదువుపై దృష్టిని కేంద్రీకరించి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. పేద, బడుగు, బలహీన విద్యార్థులకు సొంత ఖర్చులతో పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం పుస్తకాలను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సిఐ వెంకటరమణ



గోడపత్రికను విడుదల చేస్తున్న నాగేశ్వరరావు

సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నందికొట్కూరు

సిపిఎం జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు నాగేశ్వరరావు కోరారు. గురువారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో నాగేశ్వరరావు, మండల నాయకులు భాస్కర్‌రెడ్డి, లాజరేసు, నాగార్జున గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లాలో అత్యంత వెనుకబడిన ఆలూరులో ఈ మహాసభలు నిర్వహిస్తున్నామని, 10న బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు, కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్, జిల్లా కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు టి.షడ్రక్, రామాంజనేయులు, రాధాకృష్ణ హాజరవుతారని చెప్పారు. మండలాలు, గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.



మాట్లాడుతున్న సిపిఎం రాజశేఖర్, వి.ఏసురత్నం

పోరాట ఫలితమే సిద్ధాపురం ఎత్తిపోతలు : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూరు, పాములపాడు, కొత్తపల్లి మండలాల రైతుల పోరాటం ఫలితంగానే నాడు అనేక ఎత్తిపోతల పథకాలు మంజూరుకు నోచుకున్నాయని, ఇందులో భాగంగానే సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభమయ్యాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.రాజశేఖర్, డివిజన్ కార్యదర్శి వి.ఏసురత్నం, డివిజన్ నాయకులు రణధీర్ తెలిపారు. గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాడు 9 ప్రాంతాల్లో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని, ప్రధాన డిమాండ్‌లో భాగంగా సిద్ధాపురం చెరువుకు వెలుగోడు రిజర్వాయర్ ద్వారా నీరు నింపాలని పోరాటం చేసినట్లు తెలిపారు. నాటి ముఖ్యమంత్రులు కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, ఎన్‌టి.రామారావు, చంద్రబాబు నాయుడు, వైఎస్.రాజశేఖర్‌రెడ్డి దృష్టికి పలుమార్లు ఈ సమస్యలను తీసుకెళ్లినట్లు చెప్పారు.

ఎన్‌టిఆర్ మంత్రివర్గంలో నాడు రెవెన్యూ మంత్రిగా ఉన్న చంద్రబాబుకు ప్రత్యేకంగా ఈ ప్రాంతపు మెట్ట పరిస్థితిని వివరించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని సిపిఎం ప్రతినిధి బృందం కలిసిందన్నారు. 1983 నుంచి 2017 వరకూ సిపిఎంగా అనేక రాజకీయ పార్టీలతో నాటి ఎమ్మెల్యే బుడ్డా వెంగళరెడ్డి, ఏరాసు ప్రతాప్‌రెడ్డి, రైతులను, వ్యవసాయ కార్మికులను కలుపుకుని పెద్దఎత్తున పోరాటాలు చేసినట్లు తెలిపారు. ఫలితంగానే ఈనాడు ప్రారంభానికి సిద్ధమైన సిద్ధాపురం ఎత్తిపోతల పథకమన్నారు.

ఎన్నికల వాగ్ధానాలను అమలు చేయాలి

ప్రజాశక్తి-ఆస్పరి

ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం ఆస్పరిలో మండల కార్యదర్శి విరుపాక్షి అధ్యక్షతన జరిగిన సిపిఐ 10వ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిఎస్‌టితో సామాన్యులను కేంద్ర ప్రభుత్వం ఇబ్బంది పెట్టిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి చేస్తామంటు జిఎస్‌టితో సామాన్యుల నడ్డీ విరిచారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో వచ్చి నాలుగేళ్లవుతున్నా ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలం చెందాయన్నారు. కార్పొరేట్, ధనవంతుల కోసమే ప్రభుత్వాలు పని చేస్తున్నాయన్నారు. దేశంలో మతకలహాలు రేపి ఘర్షణలు పెడుతున్నారని ఆయన విమర్శించారు. విదేశాల్లో మూలుగుతున్న నల్లధనాన్ని తెప్పించి ప్రతి నిరుపేద కుటుంబాల ఖాతాల్లో రూ.10 లక్షలు జమ చేస్తామని చెప్పి ఇప్పుడు నల్ల కుబేరులకు అండగా నిలుస్తోందన్నారు. కర్నూలు జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం ఆలూరు నియోజకవర్గమన్నారు. ఈ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వేదావతిపై ప్రాజెక్టు నిర్మిస్తే లక్ష ఎకరాలకు సాగునీరు, 380 గ్రామాలకు తాగునీరు అందుతుందన్నారు. పెండింగు ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు భీమలింగప్ప, జిల్లా కార్యదర్శి రామాంజినేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గిడ్డయ్య, సహాయ కార్యదర్శి జగదీష్, నాగేంద్రప్ప, జిల్లా సహాయ కార్యవర్గసభ్యులు గురుదాస్, మద్దిలేటిశెట్టి, తిమ్మయ్య, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, మండల నాయకులు గోపాల్, రాజ్‌కుమార్, నర్సరావు, మునిస్వామి, కృష్ణమూర్తి, వీరేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామకృష్ణ


మాట్లాడుతున్న పద్మావతి

ఐసిడిఎస్ సేవలను ఉపయోగించుకోండి

ప్రజాశక్తి-చిప్పగిరి

ఐసిడిఎస్ సేవలను ప్రతి గర్భిణీ బాలింతలు, 0-5 ఏళ్లలోపు పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని నోడల్ అధికారి రామచంద్రారెడ్డి, సూపర్‌వైజర్ పద్మావతి తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ సేవలు అందించేందుకు అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారన్నారు. నేమకల్లు ఎస్సీ కాలనీలోని 3వ సెంటర్‌లో శ్రీమంతాలు, అన్నప్రాసన, ఫ్రీ స్కూలు ఎగ్జిబిషన్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు నిరంజన్ ప్రసాద్, నాయకులు పాముల సన్నప్ప, లాయర్ వలి, ఎంపిటిసి భాస్కర్, ఎంపిడిఒ అల్లాబకాష్, తహశీల్దార్ వలిబాష, ఈఒఆర్‌డి భాస్కర్‌రావు, ఎంఇఒ నారాయణస్వామి, పిఆర్ ఎఇ అన్సర్, పంచాయతీ కార్యదర్శి బాలన్న, విఆర్ఒ రాముడు, హెచ్‌ఎం రఘునాథ్, అంగన్‌వాడీ సిబ్బంది, హెల్త్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

తగ్గిన పత్తి ధరలు

ప్రజాశక్తి-ఆదోని

గత వారం రోజులుగా ఆదోని మార్కెట్ యార్డ్‌లో క్వింటాల్ పత్తి ధర రూ.5,400 కొనుగోలు చేశారు. గురువారం క్వింటాల్ పత్తి రూ.5,296తో కొనుగోలు చేయడంతో రైతులు క్వింటాలుకు దాదాపు వంద రూపాయలు నష్టపోయారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దూది ధరలు తగ్గడం వల్ల రేట్లు తగ్గాయంటు వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. మార్కెట్ యార్డ్‌కు 10700 క్వింటాళ్ల పత్తిరాగా రూ.4,869 నుంచి రూ.5,296, వేరుశనగ 1038 రాగా రూ.3,710 నుంచి రూ.3,970, ఆముదం 201 రాగా రూ.3,888 నుంచి రూ.3,918, పొద్దుతిరుగుడు 28 రాగా రూ.2,771 నుంచి రూ.2,861తో కొనుగోలు చేసినట్లు సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి లావణ్య తెలిపారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

దేవనకొండ: జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం సుహాసిని, ఫిజికల్ డైరెక్టర్ మద్దిలేటి గురువారం చెస్, స్కిప్పింగ్, యోగా తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ ఛైర్మన్ శివప్రసాద్, ప్రిన్సిపల్ సుధాకర్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి గోవిందరాజులు, ఉపాధ్యాయ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

జన్మభూమిలో సమస్యలపై నిలదీతలు

ప్రజాశక్తి-విలేకరులు

ఆదోనిరూరల్: మండలంలోని బైచిగేరిలో తహశీల్దార్ శ్రీనాథ్, కపటిలో ఎపిడి మల్లేశ్వరి బృందం, ఆరెకల్ ఎంపిగడి క్రిష్టాయనమ్మ, ఈఒపిఆర్‌డి రామాంజినేయులు బృందం, నాగలాపురంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ చంద్రశేఖర్‌రెడ్డి బృందం గురువారం 5వ విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. సమస్యలపై గ్రామస్తులు అధికారులను నిలదీశారు. గతంలో సమస్యలపై అర్జీలిచ్చిన సమస్యలను పరిష్కరించకపోవడం మళ్లీ ఈ జన్మభూమిలో ఏం పరిష్కరిస్తారో అధికారులకే తెలియాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమాలు జన్మభూమి కమిటీ సభ్యుల కనుసన్నల నడుస్తున్నాయని, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో అధికారులు విఫలం చెందుతున్నారని ప్రజలు అధికారులపై ధ్వజమెత్తారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి మీనాక్షినాయుడు, ఎపి ఫుడ్ కార్పొరేషన్ కమిటీ సభ్యురాలు గుడిసె కృష్ణమ్మ పాల్గొని జన్మభూమి కొనసాగించారు. మీనాక్షినాయుడు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఆరేకల్ గ్రామంలో నూతన పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం చంద్రన్న కానుక, చంద్రన్న బీమా పెన్షన్, రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిడిపిఒ శాంతిదుర్గ, వ్యవసాయ శాఖాధికారి పాపిరెడ్డి, ఎఇఒ శివరాములు, రామాంజినేయులు, గ్రామ సర్పంచులు, ఎంపిటిసులు, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

ఆదోని: ప్రజలెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి మా ఊరు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్ అన్నారు. గురువారం 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో జరిగిన సభల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను ఖర్చు పెడుతోందన్నారు. ఈ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందించేందుకు కృషి చేయాలన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇళ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకాన్ని చంద్రబాబు ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను సిఎం దశలవారీగా నెరవేరుస్తారన్నారు. సమస్యలను తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు కార్యక్రమంలో కౌన్సిలర్లు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు, భాస్కర్‌రెడ్డి, కొలిమి రామన్న, నాయకులు ఫకృద్దీన్, బసాపురం రామస్వామి, వేణుగోపాల్‌రెడ్డి, నల్లన్న, బాబునాయుడు, లక్ష్మీనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోసిగి: సమస్యల పరిష్కారానికే జన్మభూమి అని జిల్లా టిడిపి అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్చార్జి తిక్కారెడ్డి అన్నారు. గురువారం వందగల్లులో జరిగిన జన్మభూమిలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక నిందలు వేస్తున్నారన్నారు. హామీలను ఒక్కోటి నెరవేరుస్తున్నారన్నారు. అనంతరం కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి అధికారి సేవా దృక్పథంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. అన్ని శాఖల అధికారులు జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతానికి కృషి చేయాలన్నారు. టిడిపి సీనియర్ నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, వక్రాణి వెంకటేశ్వర్లు, నరసింహులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆస్పరి: చిరుమాన్‌దొడ్డి, అరిగేర గ్రామాల్లో గురువారం అధికారుల సమక్షంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. జడ్‌పిటిసి బొజ్జమ్మ, ఎంపిపి రత్నమ్మ, నోడల్ అధికారి చెంగల్‌రాయుడు, ఎంపిడిఒ సలీం బాషా, తహశీల్దార్ సుబ్రమణ్యం గ్రామాల్లో పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని అర్జీలు స్వీకరించారు. అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు.

నందవరం: గ్రామంలో నెలకొన్న సమస్యలను జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పరిష్కరించి జన్మభూమిని ప్రారంభించాలని గ్రామస్తులు కోరారు. గ్రామస్తులు, సిపిఎం మండల నాయకులు దేవపుత్ర కలిసి గ్రామంలో పాఠశాల పక్కనే ఉన్న కల్లు దుకాణాన్ని తొలగించాలని, ఎస్సీ కాలనీలో కల్వర్టు నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. రాయచోటి గ్రామంలో మరుగుదొడ్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, సిసి రోడ్లు, డ్రెయినేజీ తాగునీటి సమస్యను, గ్రామంలో 26 మందికి 2016-17 కరువు నష్టపరిహారం ఇవ్వాలని ఎంఎల్ రైతులు వాగ్వాదం చేశారు. వైస్ ఛైర్మన్ పుష్పావతి కలుగజేసుకొని రైతులకు సర్ది చెప్పారు. గ్రామంలో దాదాపు 40 కొత్త పింఛన్లు, 100కుపైగా కొత్త రేషన్ కార్డులను ఆన్‌లైన్ చేశామని అధికారులకు గ్రామస్తులు తెలుపగా వాటిని పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జంబన్న, తహశీల్దార్ ఈరన్న, ఎంపిడిఒ వరప్రసాద్, హౌసింగ్, పిఆర్ ఎఇలు మల్లయ్య, ప్రసాద్, ఎఒ శ్రీనివాసరావు, టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, శివారెడ్డి, సత్యారెడ్డి, సర్పంచి రంగస్వామి పాల్గొన్నారు.


ఆదోనిలో చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న నాయకులు


చిప్పగిరిలో కార్డులను పంపిణీ చేస్తున్న పద్మావతి

సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే పరిష్కరిస్తామన్నారు. ఉపాధి కూలీలకు పెండింగు వేతనాలివ్వాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, సొసైటీ డైరెక్టర్ క్రిష్ణయాదవ్, ఎఇఒ నాగరాజు, ఎంఇఒ లక్ష్మణరావు, వ్యవసాయాధికారి మునెమ్మ హౌసింగ్ ఎఇ విజయ్‌కుమార్, ఎపిఒ బొజ్జయ్య, ఎపిఎం సూర్యప్రకాష్, ఈఒఆర్‌డి వీరరాజు పాల్గొన్నారు.

చిప్పగిరి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి అందుతున్నదీ లేనిదీ తెలుసుకోవడానికి జన్మభూమి కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యమని మండల ఎంపిపి పాముల పద్మావతి తెలిపారు. గురువారం ఎంపిపి స్వగ్రామం నేమకల్లు జన్మభూమి కార్యక్రమాన్ని సర్పంచి మాలింగమ్మ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి పేదవాడికి పింఛన్లు, కొత్తరేషన్ కార్డులు, గృహాలను

మంత్రాలయం: సమస్యల పరిష్కారానికే జన్మభూమిని ప్రభుత్వం నిర్వహిస్తోందని తహశీల్దార్ పద్మనాభరావు తెలిపారు. గురువారం మాధవరం, చెట్నెహళ్లి గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వ విడత జన్మభూమి కార్యక్రమం ద్వారా మాధవరంలో 612, చెట్నెహళ్లిలో 167 దరఖాస్తులు వివిధ సమస్యలపై స్వీకరించినట్లు తెలిపారు. సమస్యల నివేదికను పై అధికారులకు పంపుతామన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి బాలునాయక్, ఎంపిడిఒ మధుసూదన్‌రెడ్డి, ఈఒఆర్‌డి మల్లికార్జున, గ్రామ సర్పంచులు రఘునాథరెడ్డి, పార్వతి, మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

పెద్దకడుబూరు: 2018 చివరి నాటికి పేదోడి సొంతింటి కల నెరవేరుస్తామని టిడిపి జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఇన్చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో గవిగట్టు గ్రామంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రభుత్వం అందించే కార్యక్రమాల గురించి చెప్పేందుకే జన్మభూమి నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏసేపు, మంజునాథ్, బసన్న, ఎంపిడిఒ వరప్రసాద్, సర్పంచి లలితమ్మ, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గోనెగండ్ల: పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి మాఊరు కార్యక్రమం సందర్భంగా నోడల్ అధికారి మురళీకృష్ణ, ఎంపిడిఒ నాగరాజుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నోడల్ అధికారి మాట్లాడుతూ ప్రతి ఇంటికి మరుగుదొడ్లను నిర్మించుకొని మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని గ్రామస్తులకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. అనంతరం చెంబుకు పూలమాలవేసి అగరబత్తులు వెలిగించి చెంబు సచ్చింది, ఆత్మగౌరవం బతికిందంటు నినాదాలు చేస్తూ గ్రామ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి రవికుమార్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి వెంకటరామిరెడ్డి, స్పెషలాఫీసర్ వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది సతీష్, మలాంగ్, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

దేవనకొండ: గ్రామంలో ప్రజలెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించాలని ఐరన్‌బండ బి.సెంటర్ గ్రామస్తులు అధికారులను నిలదీశారు. గురువారం మండలంలోని ఐరన్‌బండ బి.సెంటర్, కరివేముల గ్రామాల్లో జన్మభూమి మాఊరు ఎంపిడిఒ, తహశీల్దార్ టీం ఆధ్వర్యంలో నిర్వహించారు. తాగునీటి సమస్య, గ్రామ మట్టి రోడ్లపై కంకరతేలి గుంతలమయమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు, పాలకులు ఆ సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందారని ఐరన్‌బండ గ్రామస్తులు ధ్వజమెత్తారు. దీంతో ఎంపిపి రామచంద్రనాయుడు జోక్యం చేసుకొని వారంలోగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో జన్మభూమి కాసేపు నామమాత్రంగా కొనసాగింది. కరివేముల పంచాయతీ కార్యదర్శి పింఛన్ల మంజూరు, మరణ, జనన ధృవీకరణ పత్రాల మంజూరుకు డబ్బులు అడుగుతున్నట్లు అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి పార్వతీదేవి, ఇన్చార్జి ఎంపిడిఒ మహబూబ్‌బాష, డిప్యూటీ తహశీల్దార్ ఆదినారాయణ, సర్పంచి హుసేన్‌బీ, విఆర్‌ఒ ఖాజాహుసేన్ పాల్గొన్నారు.

రైల్వే గేటు ఏర్పాటు చేయాలని

అధికారులను అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-పెద్దకడుబూరు

పీకలబెట్ట గ్రామానికి రైల్వే గేటు ఏర్పాటు చేసేవరకు జన్మభూమి కార్యక్రమం వద్దని గ్రామస్తులు అధికారులు, నాయకులను అడ్డు కున్నారు. గురువారం మండలంలోని పీకలబెట్ట గ్రామంలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో గ్రామస్తులు అధికారులను, టిడిపి నాయకులను నిలదీశారు. ఏళ్ల తరబడి తమ గ్రామానికి రైల్వే గేటులేక చాలా ఇబ్బంది పడుతున్నట్లు గ్రామస్తులు అధికారులకు వివరించారు. ఎన్నో ఏళ్ల నుంచి రైల్వే గేటు ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు విన్నవించినా సమస్యను పట్టించుకోవడం లేదని, ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని అడ్డుకుంటే తమ సమస్య పరిష్కారమవుతుందని పీకలబెట్ట గ్రామస్తులు అధికారులను రైల్వే గేటు వద్దే గ్రామంలో రానివ్వకుండా అడ్డుకున్నారు. గేటు ఏర్పాటుపై స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు అధికారులకు తెగేసి చెప్పారు. ఎట్టకేలకు టిడిపి జిల్లా కార్యదర్శి నరర రమాకాంతరెడ్డి, స్పెషల్ కలెక్టర్ సుధార్‌రెడ్డి గేటు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో అధికారులను గ్రామంలో అనుమతించారు.



గేటు వద్ద నిలబడిన దృశ్యం

తూము ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-కోసిగి



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

మండలానికి పులికనుమ ప్రాజెక్టు ద్వారా తూము ఏర్పాటు చేసి సాగు, తాగు నీరందించాలని పులికనుమ సాధన కమిటీ సభ్యులు రాముడు, నాగరాజు, వినిత్, గోపాల్, తాయన్న, విజయ ఒకుమార్, వీరేష్ గురువారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా వందగల్లకు వచ్చిన జిల్లా కలెక్టర్ సత్యనారాయణకు వినతిపత్రం అందజే శారు. వారు మాట్లాడుతూ కోసిగి మండల ప్రజలకు వ్యవసాయం ప్రధాన జీవనాధారంగా ఉందన్నారు. రైతులకు సాగునీటి సౌకర్యమున్నా అంగట్లో ఉన్నా అల్లుని నోట్లో శని అన్న సామెతగా తుంగభద్ర నది నుంచి మండల కేంద్రానికి కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నా ఇక్కడి రైతులు సాగునీటికి నోచుకోవడం లేదన్నారు. కేవలం వర్షంపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారన్నారు. వర్షాలు సరిగా కురవకపోవడంతో వేసిన పంటలు చేతికందక పెట్టుబడిరాక అప్పులు తీర్చే మార్గంలేక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. వ్యవసాయ కూలీలకు సైతం కేవలం ఏడాదిలో నాలుగు నెలలకు మించి వ్యవసాయం పనులు దొరకడం లేదన్నారు. మండల ప్రజలు బతికేందుకు పిల్లాపాపతో దూర ప్రాంతాలకు వలస వెళ్తున్నారన్నారు. చదువుకునే పిల్లలు కూడా మధ్యలోనే చదువు మానేస్తున్నారన్నారు. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న చేతివృత్తులు కనుమరుగవుతున్నాయన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తూము ఏర్పాటు చేసి మండలానికి 10 వేల ఎకరాలకు సాగు నీరందించాలని డిమాండ్ చేశారు. సాధన కమిటీ సభ్యులు ఓంకారస్వామి, నాగేష్, నర్సయ్య పాల్గొన్నారు.



ఉపాధ్యాయినీలను సన్మానిస్తున్న దృశ్యం

సావిత్రిబాయి పూలే సేవలు ఆదర్శం


ప్రజాశక్తి-గోనెగండ్ల

సావిత్రిబాయి పూలే బాలికా విద్యకు చేసిన సేవలు ఆదర్శనీయమని యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్లు శాంతిరాజు, కాశయ్య అన్నారు. గురువారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బిసి), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నమరివీడులో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు నిర్వహించారు. మండలంలో ఉపాధ్యాయ వృత్తిలో ఉండి బాలికా విద్యావ్యాప్తికి కృషి చేసిన మహిళా ఉపాధ్యాయినీలకు బి.రాఘవేంద్ర, బి.రాముడు, జనార్దన్‌ల ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులు శ్యామలాదేవి, సామేరబానులను యుటిఎఫ్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్షకార్యదర్శులు జక్రియా, నరసింహ, నాయకులు పాలు, రంగన్న, రవి, వేణుగోపాల్, సంజీవ, ఇబ్రహీం, విజయ్ పాల్గొన్నారు.

దళితులపై దాడులు పెరిగాయి

ప్రజాశక్తి-పెద్దకడుబూరు

రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయని కెవిపిఎస్ మండల కార్యదర్శి ఆనంద్‌రాజు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు దళితులపై దాడులు, హత్యలు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రభుత్వం ఆధిపత్య కులాల కొమ్ముకాస్తూ వారికి అండగా ఉండటం విచారకరమన్నారు. కర్నూలు జిల్లా రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామంలో సాంఘిక బహిష్కరణ చేయడం దారుణమన్నారు. బనగానపల్లె మండలం ఎర్రగుడి గ్రామంలో దళిత ఎంపిపి, జడ్‌పిటిసిలను జన్మభూమి సందర్భంగా వేదికపై ఎక్కనివ్వకుండా అవమానపరచడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకొని దళితులకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి దినదినాభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి-మంత్రాలయం

ప్రజా సమస్యలను వెలుగులో తెచ్చి పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజాశక్తి దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని పీఠాధిపతుల పూర్వాశ్రమ తండ్రి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్ ఆకాంక్షించారు. గురువారం ప్రజాశక్తి 2018 క్యాలెండర్‌ను గ్రామ పంచాయతీ సమీపంలో ఆధ్యాత్మిక కేంద్రంలో ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం వార్తను ప్రచురిస్తూ ప్రభుత్వానికి తెలియజేసేలా ప్రజాశక్తి కృషి చేయడం అభినందనీయమన్నారు. కార్మికులు, కర్షకుల హక్కులు వారి పరిరక్షణ తదితర అంశాలపై ప్రస్తావిస్తూ ప్రజా ప్రతినిధుల బాధ్యతలను, అధికారుల పనితీరును తెలియజేస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొంటోందన్నారు. శ్రీరాఘవేంద్రస్వామి పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థుల సహకారంతో పత్రికకు సహకారమందిస్తామన్నారు. కార్యక్రమంలో మనం దినపత్రిక పాత్రికేయులు వేణుగోపాల్‌రెడ్డి, ఆంధ్రప్రభ దినపత్రిక జయరాజ్, సివిఆర్ న్యూస్ రిపోర్టర్ గోవిందు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎమ్మిగనూరు క్రీడాకారులు ఎదగాలి : ఎమ్మెల్యే బివి

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

జాతీయ స్థాయికి ఎమ్మిగనూరు క్రీడాకారులు ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. గురువారం శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను, ఫుట్‌బాల్ పతాకాన్ని ఆవిష్కరించారు. తండ్రి మాజీ మంత్రి బివి మోహన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపిపి శంకరయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ టౌన్‌లో రెండు ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహించారన్నారు. వీటి ద్వారా క్రీడా నైపుణ్యం స్థానిక విద్యార్థుల్లో పెరిగిందన్నారు. ఈ ప్రాంతంలో క్రీడల వల్ల ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. గుడికల్ గ్రామానికి చెందిన ఇద్దరు క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపికయ్యారని, ఫుట్‌బాల్ కోచ్ మాబు సహకారంతో జాతీయ సహకారంతో ఎంపికవుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జరిగే సౌత్ ఆఫ్రికా టీం పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ఆడే అవకాశముందన్నారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కొండయ్యచౌదరి, కౌన్సిలర్లు రామకృష్ణ, టిడిపి నాయకులు మిరాయి నరసింహులు, రామదాస్‌గౌడ్, రాజేంద్ర పాల్గొన్నారు.



ప్రతి ఇంటికి మరుగుదొడ్డి : కలెక్టర్

ప్రజాశక్తి-గోనెగండ్ల



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుతుందని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. గురువారం గోనెగండ్లలోని పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి మా ఊరుకు హాజరైన ఆయన అధికారులతో మాట్లాడారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో ముందంజలో ఉందన్నారు. ఇప్పటి వరకు 50 శాతం ప్రగతిని సాధించినట్లు, మిగతా 50 శాతం కూడా ప్రజల్లో చైతన్యం తెచ్చి పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ఆఫీసుల ఎదుట ఖాళీ స్థలముంటే అందులో ఆకుకూరలు, కూరగాయాలు పండించి అంగన్‌వాడీ కేంద్రాలకు వాడుకోవాలన్నారు. అనంతరం జన్మభూమి కార్యక్రమంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి మురళీకృష్ణ, ఎంపిడిఒ నాగరాజు, డిప్యూటీ తహశీల్దార్ ఉమారాణి, పిఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇలు వెంకటేశ్వర్లు, మునెయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచి నాగేష్‌నాయుడు, ఉప సర్పంచి రవికుమార్ **నాయుడు**, హెచ్‌ఎంలు శాంతిరాజు, ఆశాజ్యోతి, అంజినయ్య, పంచాయతీ సిబ్బంది సతీష్, మలాంగ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి పింఛన్లు అందించాలి

నందవరం: గ్రామంలో ప్రతినెల 6లోగా పింఛన్లు అందేలా పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి జంబన్న, గ్రామ ప్రత్యేకాధికారి తహశీల్దార్ ఈరన్న గురువారం నందవరం పంచాయతీ కార్యాలయంలో పింఛన్లు అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామంలోని 1756 పింఛన్‌దారులతో పింఛన్లు అందించాలని, వేలిముద్రలు పడని వారికి ఐరిష్ ద్వారా పింఛన్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దాలయ్య, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ వడ్డేగోపాల్ పాల్గొన్నారు.

తిప్పనూరులో ఉచిత వైద్య శిబిరం

గోనెగండ్ల: మండలంలోని తిప్పనూరు గ్రామంలో మైక్యూర్ ఆసుపత్రి కర్నూలు వారిచే గురు వారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 90 మందికి డాక్టర్ ధీరజ్‌కుమార్ బిపి, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామస్తులకు పరిసరాల పట్ల అవగాహన కల్పించారు. తమ వైద్యశాలలో డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు, ఎన్‌టిఆర్ వైద్య, ఇహెచ్‌ఎస్ ఎంప్లాయిస్ హెల్త్ స్కీం, ఆరోగ్య భద్రత, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ ఉద్యోగు లకు ఆరోగ్య పథకం, ఇన్సూరెన్స్ లబ్ధిదారులకు నగదురహిత చికిత్సలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నిరసనల మధ్య జన్మభూమి

పాత డైలాగులతో కాలయాపన

ప్రజాశక్తి-ఆదోని

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5వ విడత జన్మభూమి నిరసనల మధ్య సాగింది. అధికారులు పాత డైలాగులతో ప్రజలకు నచ్చజెప్పి మొక్కుబడిగా జన్మభూమి సభలు ముగిస్తున్నారు. దీంతో ప్రజాధనం దుర్వినియోగం తప్ప సామాన్య ప్రజలకు జన్మభూమి మా ఊరు వల్ల ఎలాంటి ఉపయోగం లేదు. డివిజన్‌లోని పలు గ్రామాల్లో గతంలో ఇచ్చిన దరఖాస్తులకే దిక్కులేదని, మరి ఏం ముఖం పెట్టుకొని వస్తున్నారంటు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బసరకోడులో అధికారులను నిలదీశారు. ఉపాధి పనులు చేసిన వారికి పెండింగు బిల్లులు ఇవ్వాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసినా చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లు ఉంది. పెద్దపెండేకల్లు గ్రామంలో రస్తా విషయంలో గత జన్మభూమిలో అధికారుల దృష్టికి తీసుకొచ్చినా ప్రయోజనం లేకపోవడంతో జన్మభూమి అధికారులను ప్రజలు నిలదీశారు. జన్మభూమిలో దరఖాస్తు చేసుకుంటే పరిష్కారమవుతాయని ప్రభుత్వం ప్రజాధనంతో సభలు నిర్వహిస్తున్న సందర్భంలో దరఖాస్తులు చేసుకున్న నిరుపేదలకు ఇప్పటికీ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాకపోవడంతో జన్మభూమి జనంలేని జన్మభూమిగా కొనసాగుతోంది. కొన్ని ప్రాంతాల్లో పెన్షన్‌దారులే ప్రజలుగా అనుకొని వచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు సందేశమిస్తున్నారు. ప్రజాధనం దుర్వినియోగం తప్ప జన్మభూమితో పేదలకు ఒరిగిందేమి లేదు. వేలకు పైగా వివిధ సమస్యలపై జన్మభూమిలో అర్జీలు పెట్టుకున్నారే తప్ప ఒక్కటి కూడా పరిష్కారానికి నోచుకోలేదు. పట్టాదారు పాస్ పుస్తకాల కోసం, కల్లుబావిలో పేదలు గుడిసెలు వేసుకున్న స్థలంలో ప్రొసెసింగ్ సర్టిఫికెట్ కోసం గత జన్మభూమిలో అర్జీ పెట్టుకున్నా నేటికీ అతీగతి లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో జరిగే జన్మభూమిలో అధికారులు తప్ప ప్రజలు ఉండటం లేదు. కొన్ని ప్రాంతాల్లో ప్రజల కంటే అధికారులే ఎక్కువగా కనిపిస్తున్నారు. ప్రజాధనం దుర్వినియోగం తప్ప పేదలకు ఈ జన్మభూమితో ఒరిగిందేమీ లేదని పేర్కొంటున్నారు.

సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

7న సిద్ధాపురానికి సిఎం చంద్రబాబు

11న పంచాయతీరాజ్ శాఖమంత్రి లోకేశ్ రాక

కర్నూలు కలెక్టరేట్: గత మూడ్రోజులుగా జిల్లాలో జరుగుతున్న జన్మభూమి మాఊరు కార్యక్రమంలో దాదాపుగా ఇప్పటికే 30వేల ప్రజా సమస్యలకు సంబంధించిన వినతులందాయని జిల్లా కలెక్టర్ ఎస్.సత్యనారాయణ తెలిపారు.


మాట్లాడుతున్న కలెక్టర్

ఈ సమస్యల న్నింటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈనెల 7న ఆత్మకూరులోని సిద్ధాపురం గ్రామంలో జరిగే జన్మభూమి మాఊరు కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొంటారని వెల్లడించారు. ముందుగా సిఎం సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తారన్నారు. మైనార్టీసంక్షేమ శాఖకు సంబంధించి రూ.54కోట్ల పనులకు, ఆత్మకూరు పట్టణ పేదల గృహ నిర్మాణ సముదాయం 4వేల ఇళ్లకు శంకుస్థాపన చేస్తారని వెల్లడించారు. గురువారం కలెక్టర్ తన క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జన్మభూమి మాఊరు కార్యక్రమంపై పలు వివరాలను వెల్లడించారు. 11న పంచాయతీరాజ్ శాఖమంత్రి నారాలోకేశ్ బనగానపల్లెలో జరిగే జన్మభూమిలో పాల్గొంటారని ఆయన తెలియజేశారు. సమావేశంలో సిపిఓ ఆనంద్‌నాయక్, సమాచారశాఖ డిప్యూటి డైరెక్టర్ సామేల్‌సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విలేకరులు

ఆలూరురూరల్: సిపిఎం 21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు రామకృష్ణ అన్నారు. గురువారం సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ వద్ద జీపుజాత ప్రారంభించి ఆయన మాట్లాడారు. వెనుకబడిన పశ్చిమ ప్రాంతం అభివృద్ధికి నోచుకోకుండా పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు, నిరుద్యోగులు, వ్యవసాయ కూలీలు ఉపాధి కోసం వలసలు వెళ్లి ఎంతోమంది సుదూర ప్రాంతంలో కాలం వెల్లదీస్తున్నారన్నారు. పదుల సంఖ్యలో ఎకరాల పొలమున్నా రైతు కూలికి వెళుతున్న పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వాలు, పాలకులు ఎందరు మారినా శాశ్వత పరిష్కార దిశగా అభివృద్ధి చేయడం లేదన్నారు. నియోజకవర్గంలో నగరడోణ, వేదావతి రిజర్వాయర్లతోపాటు ఆస్పరి, జొహరాపురం వద్ద రిజర్వాయర్లు నిర్మించి 106 చెరువుకు నీటిని నింపి సాగు, తాగు నీరందించాలని, జింక పార్కు ఏర్పాటు చేయాలని, తక్షణమే పరిహారమందించాలని డిమాండ్ చేశారు. తదితర సమస్యలపై జిల్లా మహాసభల్లో చర్చించి కార్యచరణ రూపొందించి భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధమవుతామన్నారు. గ్రామస్తులను చైతన్యపరిచేందుకు గ్రామాల్లో జీపుజాతా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు హనుమంతు, నారాయణస్వామి, తిమ్మప్ప, షాకీర్, మైనా, పంపాపతి, రాముడు, ఆటో యూనియన్ నాయకులు మున్నా, హరి, నాగరాజు పాల్గొన్నారు.

ఆస్పరి: ఈనెల 10, 11, 12న జరిగే సిపిఎం 21వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ కోరారు. గురువారం అంబేద్కర్ కూడలి వద్ద జీపు కార్యక్రమాన్ని సీనియర్ నాయకులు చిన్నసుంకన్న జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం మండల నాయకులు బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుమాన్‌దొడ్డి, అలిగేర, చిగిళి, బిణిగేరి, నగరూరు, తంగరడోణ, కల్లపర్రి, దొడగొండ, తోగలగల్లు, ములుగుందం, పలుకూరుబండ తదితర గ్రామాల్లో జీపుజాతా నిర్వహించినట్లు తెలిపారు. దేవరగట్టు ప్రాంతంలో జింకల పార్కు ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. మండలంలో బుధవారం జరిగిన ప్రమాదంలో మరణించిన హోళగుంద మండలం కొత్తపేటకు చెందిన కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని, కుటుంబంలో ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రంగస్వామి, రామాంజిని, రంగమ్మ, మల్లేష్, శేషప్ప, డివైఎఫ్ఐ నాయకులు రామనాయుడు, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ప్రకాష్, సింహాద్రి పాల్గొన్నారు.


ఆలూరులో జీపుజాతాను జెండానూపి ప్రారంభిస్తున్న రామకృష్ణ

హాలహర్వి: ఆలూరులో జరిగే సిపిఎం 21వ జిల్లా మహాసభల జయప్రదానికి జీపుజాత నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా నాయకులు పిఎస్ రాధాకృష్ణ అన్నారు. గురువారం హాలహర్వి నుంచి జీపుజాతను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ జీపుజాత 5న హోళగుందలో ముగుస్తుందన్నారు. జిల్లా మహాసభలను ఆలూరు నియోజకవర్గ కేంద్రంలోని వాసవి కల్యాణ మండపంలో 10,11,12 తేదీల్లో జరుగుతాయన్నారు. ప్రజలు, రైతులు, శ్రేయోభిలాషులు, యువత మహాసభల్లో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. సిపిఎం మండల నాయకులు కృష్ణ, ధనుంజయ, రాజేష్, ధనుంజయ, యూసూఫ్, రంగన్న పాల్గొన్నారు.

యోగా పీజీ డిప్లొమా కోర్సులను ప్రారంభిస్తాం : విసి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

విశ్వవిద్యాలయంలో యోగా పిజి డిప్లమా కోర్సులను ప్రారంభిస్తామని రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వై.నర్సింహులు ప్రకటించారు. గురువారం యూనివర్సిటీలోని సమావేశపు భవనంలో యోగా ట్రస్టు, రాయలసీమ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పంద పత్రాలపై రిజిస్ట్రార్ బి.అమర్‌నాథ్, యోగా ట్రస్టు అధ్యక్షులు టిఎల్.నర్సింహులు సంతకాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా విసి నర్సింహులు మాట్లాడుతూ ప్రస్తుతం యువతకు యోగా ఎంతో అవసరం అని పేర్కొన్నారు. మనదేశంలో ఎంతో చరిత్ర కలిగిన యోగాపై ఇక్కడ విద్యార్థులతో పరిశోధన చేయడమంటే అభినందించదగ్గ విషయమన్నారు. రాబోయే రోజుల్లో యోగా విద్యలో ప్రత్యేక కోర్సులను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ మధుసూదనవర్మ, యోగా కోఆర్డినేటర్ డా.కవిత, రమణయ్య, యోగా శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యులో అండ్రాడ్ యాప్‌పై శిక్షణ : రాయలసీమ విశ్వవిద్యాలయంలో గురువారం అండ్రాడ్ యాప్ తయారీపై మూడ్రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వై.నర్సింహులు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని విషయాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంప్యూటర్ సైన్సు విభాగం హెచ్ఒడి ప్రొఫెసర్ వి.జయకుమార్, ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ప్రభుతోపాటు పలువురు పాల్గొని విద్యార్థులకు అండ్రాడ్ యాప్‌పై శిక్షణను అందజేశారు.

వైభవంగా నీలకంఠేశ్వరస్వామి రథోత్సవం


రథోత్సవంలో వేలాదిగా పాల్గొన్న ప్రజలు

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

పట్టణంలో శ్రీనీలకంఠేశ్వరస్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం రథోత్సవం వేలాది జనసందోహం మధ్య ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలకు ఆలయ ప్రముఖులు మాచాని నీలకంఠ నాగరాజు, కుటుంబ సభ్యులు మాచాని శివన్న, మాచాని సోమప్ప కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు, హోమాలు వేదమంత్రోచ్చరణల మధ్య నిర్వహించారు. ఈ రథోత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కెయి కృష్ణమూర్తి, మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపి బుట్టారేణుకా, ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ఎమ్మెల్సీ కెయి ప్రభాకర్, టిడిపి జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ బిటి నాయుడు, మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, వైపిపి నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి, మంత్రాలయం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి, సోదరుడు పి.శ్రీనివాసరెడ్డి, డిసిసి అధ్యక్షుడు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకులు వై.రుద్రగౌడ్, జిల్లా యువజన సంఘం నాయకులు కుమార్‌గౌడ్, మంత్రాలయం ఎంపిపి సీతారామిరెడ్డి, వైసిపి నాయకులు ప్రదీప్‌రెడ్డి, ధరణీరెడ్డి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి మురహరి రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సాయిసరస్వతీ ముందు వరుసలో ఉండి రథోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి ప్రసాద్ ఆధ్వర్యంలో 10 మంది సిఐలు, 23 ఎస్ఐలు, 200 మంది పోలీసు, హోంగార్డులతో బందోబస్తు నిర్వహించారు.


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న దళిత, ప్రజా సంఘాల నాయకులు

భీమ్‌కోర్‌గావ్ ఘటనకు నిరసనగా

దళిత, ప్రజాసంఘాలు ధర్నా

దళితులపై దాడులు చేసిన వారిని శిక్షించాలి

ఎండి ఆనంద్‌బాబు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

మహారాష్ట్రలోని భీమ్‌కోర్‌గావ్ గ్రామ దళితులపై జరిపిన ఆధిపత్య దాడులకు నిరసనగా గురువారం కలెక్టరేట్ ఎదుట దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించారు. కెవిపిఎస్ నగర కార్యదర్శి ఆర్.నర్సింహులు అధ్యక్షత వహించారు. ధర్నాలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఆనంద్‌బాబు, సీనియర్ దళిత సంఘం నాయకులు టిపి.శీలన్న, టి.లక్ష్మయ్య, సమచార హక్కు చట్టం నేతలు జయన్న, టి.లక్ష్మినారాయణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.రామకృష్ణ, ఎస్ఎమ్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎర్రపాలెం అజయ్, ఆటోవర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్, రాధాకృష్ణ, అంబేద్కర్ స్ఫూర్తి సొసైటీ అధ్యక్షులు ఎస్.మునెయ్య, బిఎస్‌పి నాయకులు మాధవస్వామి, సఫాయి కర్మాచారీ సంఘం జిల్లా కార్యదర్శి ఎ.గురుస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతు న్నాయని పేర్కొన్నారు. 200 సంవత్సరాల చరిత్ర కల్గిన దళిత వీరులను స్మరించుకోవడం కూడా జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. భీమ్‌కోర్‌గావ్ గ్రామాలు 200 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా త్యాగానికి గుర్తుగా చేసుకుంటున్న ఉత్సవం అగ్రకులాల అనవసరపు జోక్యంతో ఘర్షణగా మారి ఒక వ్యక్తి చావుకు కారణమైందన్నారు. దేశవ్యాప్తంగా మతోన్మాదశక్తులు కులాలను రెచ్చగొడుతూ చిచ్చుపెట్టి హత్యాకాండ చేస్తున్నారన్నారు. ఈ ఘటనతో దేశవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. రాష్ట్రంలో కూడా గుంటూరు జిల్లాలోని గొట్టిపాడు, విశాఖ, కడప జిల్లాలోని మైదుకూరులో దళితులపై దాడులతోపాటు మన జిల్లాలోని నక్కలదిన్నెలో సాంఘిక బహిష్కరణ, బనగానపల్లె మండలంలోని ఎర్రగుడి గ్రామంలో దళిత ఎంపిపి, జెడ్పిటిసిని జన్మభూమి సందర్భంగా వేదికపైకి ఎక్కనివ్వకుండా అడ్డుకున్నారన్నారు. ఇలాంటి రాజ్యాంగపు శక్తులకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమిస్తామన్నారు. ఇప్పటికైనా దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న మతోన్మాద శక్తుల దాడులకు ప్రతిఘటించాలన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎంఎన్.రాజు, నంద్యాల డివిజన్ కార్యదర్శి కె.నాగరాజు, చాగలమర్రి మండల కార్యదర్శి మద్దూరు ఓబులేష్, నాయకులు విజయ్, బాలయ్య, కె.నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు సాయిబాబా, కెవిపిఎస్ జిల్లా నాయకులు తిమ్మప్ప, సంపత్, రమేష, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.